ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 21, అక్టోబర్ 2023 16 పేజీలు




## విజయలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మ వారు

16వ పేజీలో...


# హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల మాయాజాలం!

## చెప్పేదొకటి చేసేది మరొకటి

- వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లాక రోగులు ఇబ్బందులు
- ఈ వ్యాధికి ఇన్సూరెన్స్ వర్తించదని ఆసుపత్రి వైద్యులు తిరస్కరణ
- డబ్బులు పెట్టి వైద్యం చేయించుకుంటున్న రోగులు
- కరువైన అధికారుల పర్యవేక్షణ

ప్రభాతవార్త, ఖమ్మం : హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. కొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు మంచిగా సర్వీస్ ఇస్తున్నప్పటికీ మరికొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు సక్రమంగా సర్వీసు ఇవ్వడం లేదు. కొన్ని కంపెనీలు ఇన్సూరెన్స్ చేసుకునేటప్పుడు ఏజెంట్లు వచ్చి మీకు మీ పిల్లలు మీ ఫ్యామిలీకి అందరికీ ఇన్సూరెన్స్ చేస్తే మీకు ఎప్పుడైనా జబ్బు పడి హాస్పిటల్‌కు వెళ్తే మీకు హాస్పిటల్లో ఏ ఖర్చూ లేకుండా మీకు సంవత్సరం పాటు వైద్యం అందుతుందని అనేక మాటలు చెప్పి ఆరోగ్య బీమా చేయించుకుంటున్నారు. అలా చెప్పాక అనేక మంది హెల్త్ ఇన్సూరెన్స్‌లు చేసుకుంటున్నారు. అలా చేసిన తర్వాత ఎప్పుడైనా వైద్యానికి హాస్పిటల్‌కు వెళితే హెల్త్ ఇన్సూరెన్స్ దారులు వైద్యం చేయించుకుంటే వైద్యంచేసి డిశ్చార్జ్ అయ్యే టప్పుడు వైద్యులు మీకు ఇన్సూరెన్స్ రాలేదు మీరు డబ్బులు కట్టి డిశ్చార్జ్ కావాలని చెపుతున్నారు.

ఇన్సూరెన్స్ కంపెనీదారుల నుండి సమాధానాలు సక్రమంగా రావడం లేదని ఇన్సూరెన్స్ దారులు పేర్కొంటున్నారు. మళ్లీ వాళ్ల ఏజెంట్ దగ్గరికి వెళ్లి విచారించగా మీకు ఇవి వర్తించవు మీరు ఆరోజు వద్దన్నారు అని చెప్పి మీకు ఇది




2వ పేజీలో...



9లో..

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందించాం

- మీ అందరి అభివృద్ధి బాధ్యత నాది
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులతో సహా ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి తన శక్తి మేరకు అందజేశానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధి బాధ్యత తనదేనని, తనను మరొకసారి నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మం కార్పొరేషన్ 24వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు.

# ఈవీఎంల మొదటి.. ర్యాండమైజేషన్

బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు,వివిప్యాట్‌ల కేటాయింపు

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం,అక్టోబర్ 20, ప్రభాతవార్త ః జిల్లాకు కేటాయించిన ఈవిఎంల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, రిటర్నింగ్ అదికారులు, రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో



2లో..



12లో..

# కలెక్టరేట్‌లో.. బతుకమ్మ సంబురాలు

ఐడీవోసీ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు శుక్రవారం అంబరాన్నంటాయి. అన్ని శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు రంగురంగు పూలతో తయారు చేసిన బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కలెక్టర్ ప్రియాంక ఆల బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఆడారు. దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్

- హస్తం గూటికి ఎంపిపి దంపతులు
- తుమ్మల సమక్షంలో చేరిక

రఘునాథపాలెం అక్టోబర్ 20 ప్రభాతవార్త : ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రవాణా శాఖ



2లో...

# హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల మాయాజాలం

(మొదటి పేజీ తరువాయి..)

క్లైమ్ రాదు అని చెప్పి తప్పించుకు తిరుగుతున్నారు.మధ్యతరగతి కుటుంబాల కోసం చేయూతను ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నది,ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇన్సూరెన్స్ అనేది ఆరోగ్య భీమాకు అని చెప్పడం మాటల్లో ఉందిగాని చేతల్లో లేదని హెల్త్ ఇన్సూరెన్స్ చేసిన కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇన్సూరెన్స్ చేసుకుంటే రాయితీ ఉంటుంది అని చెప్పడం మూలంగా ఒక సెంటిమెంట్ పెట్టడంతో అనేక సంస్థలు చాలా ఏర్పడుతున్నాయి.వీటిని అరికట్టడానికి వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్యం మంచిగా లేనప్పుడు ప్రైవేట్ దవాఖానలో చూపించుకోవడం కూడా ప్రజలకు నమ్మకం లేకుండా పోతుంది.మొదట గవర్నమెంట్ యొక్క దవాఖానాల్లో వైద్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ఈ మోసం చేస్తున్నటువంటి ఇన్సూరెన్స్ కంపెనీలను నిబంధనల ప్రకారం నడుచుకోవాలని కోరుకుంటున్నారు.హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు కొన్ని ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజలను మోసం చేస్తూ ఇన్సూరెన్స్ చేయించుకోని అవసరానికి ఆ హెల్ ఇన్సూరెన్స్ కార్డులు సక్రమంగా పనిచేయక ఆసుపత్రుల్లో మళ్లీ డబ్బులు కట్టి ఇంటికి వస్తున్నారు.ఇలా అనేక మంది ఎంతో మోసపోతున్నామని బాధితులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మోసాలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని హెల్త్ ఇన్సూరెన్స్ బాధితులు కోరుతున్నారు.

# ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్

(మొదటి పేజీ తరువాయి..)

శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాకు కేటాయించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్‌లను మొదటి రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు తెలిపారు. జిల్లాకు ఎన్నికల సంఘం నుండి 3002 బ్యాలెట్, 2390కంట్రోల్ యూనిట్లు, 2343వివిప్యాట్లు కేటాయించగా, ఫస్ట్ లెవల్ చెకప్ తర్వాత 2899 బ్యాలెట్, 2289కంట్రోల్ యూనిట్లు, 2242వివిప్యాట్‌లు పనిచేయునని గుర్తించి వాటిని జడ్పీలోని గోడౌన్‌లో పటిష్ట బందోబస్తుతో భద్రపరచామన్నారు. జిల్లాలో 1455 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 155, పాలేరులో 289, మధిరలో 268, వైరాలో 252, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 291 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొదటి రాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలను బట్టి బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లుతో పాటు బఫర్‌గా 25శాతంతో, వివిఫ్యాట్లు సంఖ్యతో పాటు బఫర్‌గా 40శాతం కేటాయించనున్నట్లు ఆయన అన్నారు. మొదటి రాండమైజేషన్ వచ్చిన ఈవిఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో గోడౌన్ నుండి తీసి, గట్టి పోలీస్ భద్రతతో సంబంధిత నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. 3సార్లు రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టి, 3వసారి చేపట్టిన ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల అంగీకారంతో కలెక్టర్ ఆమోదించారు. సత్తుపల్లి పట్టణంలో 190వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఈ నెల 4న తుది పబ్లికేషన్ పిదప 16వందల పైచిలుకు ఓటర్లు ఉండగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అక్జిలరి పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రచారం ప్రారంభం అయినందున ప్రచార అనుమతులకు సువిధ పోర్టల్‌లో 48గంటల ముందుగా ధరఖాస్తులు చేయాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల వ్యయ నియంత్రణకు ప్రచార ఖర్చులు ఖరారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజేంట్ల జాబితా ఇవ్వాలన్నారు. సి విజిల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, అందరికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. కొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు ఈ నెల 30వరకు సమయం ఉన్నట్లు, ఆంకనూ నమోదు కానీ ఓటర్లు ఉంటే, వెంటనే నమోదు చేయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మదుసూదన్‌నాయక్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డీవోలు జి గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసీ రాజేశ్వరి, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసునూరి శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి జీఎస్ఆర్‌ప, విద్యాసాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్ ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పి దుర్గాప్రసాద్, ఎన్ సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి, జి కృష్ణ, టీడీపీ పార్టీ ప్రతినిధి కె కరుణాకర్, అధికారలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

## అటవీ గ్రామాల్లో ప్రజాదీవెన యాత్రలో గండ్ర

*ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తామని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గ ప్రజల ఆశీర్వాదం కోసం శుక్రవారం 2వ రోజు ప్రజాదీవెన యాత్రలో భాగంగా భూపాలపల్లి రూరల్ మండలంలోని రాంపూర్, నందిగామ, దీక్షకుంట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, న్యూలంబాడి తండా గ్రామాల్లో యాత్ర చేపట్టారు. భూపాలపల్లి రూరల్ మండలం పార్టీ అద్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య, టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కోంరయ్య, మహిళా కాంగ్రేస్ జిల్లా అద్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, మండల నాయకులు పిప్పాల రాజేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు బండ శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్ పార్టీ శ్రేణులతో కలసి చేరుకోగా మహిళలు మంగళహారతులతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీకి ఆరు గ్యారంటీల భయం పట్టుకుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదన్నర ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పోడు భూముల రైతులకు ఒరిగిందేమి లేదని, కాంగ్రేస్ పార్టీ అధికారంలోనే పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రేస్ పార్టీకి దక్కుతుంద న్నారు. భూపాలపల్లిలో బిఆర్ఎస్ పార్టీ గెలిపిస్తే డబ్బులు గెలిచినట్లు, నేను గెలిస్తే భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు గెలిచినట్లు అని జీఎస్సార్ అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుందని గృహలక్ష్మి, దళితబంధు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజలను మరోమారు మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్సార్ వెంట పెద్ద ఎత్తున కాంగ్రేస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల అద్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# సింగరేణి ప్రాంతంలో ప్రచారం నిషేధం

*ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,*

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపద్యంలో సింగరేణి గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ప్రచారంను నిషేదించం జరిగిందని భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగులు రాజకీయ పార్టీలకు చెందిన వారు ద్వారా సమావేశం నిర్వహించటం, పాల్గొనటం వంటి పనిచేయరాదని సింగరేణి సంస్థ సంచాలకుల ఆదేశాల మేరకు నిషేదం విధించటం జరిగిందని వెల్లడించారు. ఒకవేళ యూనియన్ నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగులు పై ఆదేశాలను దిక్కరించి ద్వారా సమావేశాల్లో, పార్టీ సమావేశాల్లో పాల్గొంటే దమాషా పద్ధతిన వేతనాలను చెల్లించడమో కాకుండా సంస్థ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా ద్వారా సమావేశాలు, పార్టీ ప్రచారాలు నిర్వహించినట్లయితే ఇట్టి విషయంను ఎన్నికల కమీషన్ దృష్టికి తెలియపరచటం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు గని పరిసరాల్లో, కార్యాలయాల్లో సమావేశంలో పాల్గొనకుండా సంస్థ నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించటంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ ప్రకటనలో కోరటం జరిగింది.

# బిఆర్ఎస్ కు బిగ్‌షాక్

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఏకైక మండలం రఘునాథపాలెం మంత్రికి అత్యంత సన్నిహితంగా ఉంటూ గత ఎన్నికల్లో మండలఅధ్యక్ష పదవి కట్టబెట్టిన విషయం తెలిసిందే. మండల పరిధిలోని పాపాటపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య లాలు సతీమణి భూక్య గౌరి ఎంపిపి గా అధికార బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. శుక్రవారం ఆ పార్టీకి రాజీనామ చేసి మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో దంపతులిద్దరు హస్తం గూటికి చేరుకున్నారు. దీంతో వారు తీసుకున్న నిర్ణయం వల్ల బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, క్యాంప్ కార్యలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలు

## - గౌరమ్మకు కమిషనర్ దంపతులు పూజలు

ఖమ్మం క్రైమ్ అక్టోబర్ 20, ప్రభాతవార్త :



ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానం లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ ఆయన సతీమణి హృదయ మేనాన్ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగురంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు. పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకువచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ, కోలాటాలు ఆడి ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్‌ఆర్డర్ ప్రసాద్‌రావు, ఎసిపీలు హరికృష్ణ, గణేష్, భస్వారెడ్డి, ప్రసన్నకుమార్, సాంబరాజు, నర్సయ్య, ఆర్‌ఐలు కామరాజు, శ్రీశైలం, సిఐలు స్వామి, కుమారస్వామి, శ్రీహరి, చిట్టిబాబు, శ్రీధర్, సతీష్, ఎవో అక్తరున్నీ సాబేగం పాల్గొన్నారు.

# స్వంత ఊర్లకు వేళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

*ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,*

దసరా పండుగ సందర్భంగా స్వంత ఊర్లకు వేళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని భూపాలపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఏ రాంనర్సింహారెడ్డి సూచించారు. దసరా పండుగ సందర్భంగా స్కూళ్లకు సెలవులు ఉన్నందువలన తల్లిదండ్రులు పిల్లలు, కుటుంబ సభ్యులతో కలసి విహారయాత్రలు, స్వంత ఇండ్లకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో తాము నివసించే ఇంటికి తాళం సక్రమంగా వేయటంతో పాటు విలువైన వస్తువులు, బంగారం, డబ్బులను తమ వెంట తీసుకుపోవాలని లేదా బ్యాంకు లాకర్‌లలో దాచాలని సూచించారు. లేదా ఇంట్లో ఎవరినైనా ఉంచి వెళ్లాలని, మీ ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని మీ ఫోన్లో మీ ఇంటిని ఒక కంట కనిపెట్టాలని కోరారు.

# వాటాను ఇప్పించిన నేతలకు కృతజ్ఞతలు

*ప్రభాతవార్త భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్20,*

సింగరేణి కార్మికులకు లాభాల వాటాను ఇప్పించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకులు బి వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యలకు కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆ సంఘం నాయకులు గడిపె చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు శుక్రవారం సాయంత్రం లాభాల వాటాను వారి ఖాతాలో పడేందుకు టీబీజీకేఎస్ కృషిచేసిందని అన్నారు. ఈనెల 21న దసరా అడ్వాన్స్ సైతం చెల్లించటం జరుగుతుందని వివరించారు.

# కామేపల్లిలో కోలాహలంగా బతుకమ్మ సంబురాలు

## ఆడి... పాడి... సందడి చేసిన మహిళాధికారులు, ఉద్యోగులు

### ప్రకృతి పూలతో బతుకమ్మలను తయారుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు

*కామేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త :*

కామేపల్లి రైతు వేదిక ఆవరణంలో బతుకమ్మ సంబురాలను శుక్రవారం కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని మహిళా అధికారులు, ఉద్యోగులు, మహిళలు ప్రకృతి పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో హోరెత్తించారు. పూల పండుగను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో





నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పె విధంగా సంబురాలు అంబరాన్ని అంటే విధంగా నిర్వహించారు. భారీ బతుకమ్మలను ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఏవోబి. తారాదేవి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, డాక్టర్లు నెల్లూరి చందన, జి. శిరీష, పీఆర్ ఏఈ పి. వాసు, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, పంచాయితీ కార్యదర్శి పెంద్ర



అనిల్‌కుమార్ తిలకించారు. ఉత్సవాల విశిష్టతను వివరించారు. బతుకమ్మల ప్రదర్శనలో, మహిళలతో పాటు బతుకమ్మ ఆటపాటలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పి. వేదిత, కే. ప్రతిభ, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై. జ్ఞానమ్మ, దుగ్గి పాపారాణి, డి. వసంత, ఎస్. సత్యవతి, ఏ. నిర్మల, లక్ష్మీ, సెర్ప్ సీసీ ఎన్నమాల సరోజిని, సీసీ పెరుగు మల్లయ్య, మండల పరిషత్ ఇన్‌చార్జి పర్యవేక్షకులు



మైలవరపు సాంబశివరావు, రాజు, అయిల వెంకటసత్యనారాయణ చారి, ఏఎన్ఎంలు ఎస్ రమాదేవి, సునీత, పంచాయితీ కార్యదర్శులు జి. నెహ్రూ ,కోటేశ్వరరావు, భార్గవి, అనురాధ, పార్వతి, విజయ, షాహిదా, బుజ్జి పాల్గొన్నారు.

## సిడి ఆవిష్కరించిన విప్‌రేగా



*పినపాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

రేగా గర్జన పాటల సిడిని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు శుక్రవారం ఆవిష్కరించారు. మండలంలో పర్యటించిన ఆయన ఇ. బయ్యారం క్రాస్‌రోడ్డులో కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ పాటల సిడిలు ఎంతో ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రబుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎంపిపి గుమ్మడి గాంధీ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*పినపాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇ. బయ్యారం సిఐ శివ ప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సందడి నేపథ్యంలో మోసగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ప్రత్యేక ఆఫర్లు ఇచ్చే కంపెనీలు, అసలైనవా, నకిలీవనా అని నిర్ధారించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి డబ్బు కోల్పోతే 24 గంటల్లో సైబర్ క్రైం నెంబర్ 1930కి కాని డయల్ 100 కాని ఫోను చేసి అన్ని ఆధారాలు సమర్పించాని కోరారు.

## 6 గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయం

### బీర్ల ఐలయ్య గెలుపు తథ్యం

*మోటకొండూరు ప్రభాతవార్త:*

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయం అని మోటకొండూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖ్యాయమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను సోనియా గాంధీ ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన మాహాలక్ష్మి పథకం, ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2500, రూ.500 గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్, గృహ జ్యోతి పథకం ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మానానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం, ఉద్యమకారులకి 250 చదరపు గజల ఇఇంటి స్థలం, యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు, చేయూత పెన్షన్ ద్వారా రూ.4వేలు నెల వారి పెన్షన్, రూ.10లక్షల ఆరోగ్య శ్రీ భీమా వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని చెప్పారు. మండలంలో ప్రతి వార్డు, ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు తీసుకుని వెళ్లి ప్రజలను చైతన్య పరుస్తునని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్క రాష్ట్రం అయిన కర్ణాటకలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను కాంగ్రెఎస్ పార్టీ నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉచిత హామీలకు మోసపోవద్దు అని కోరారు. సంక్షేమ పథకాలతో కేసీఆర్ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. కేసీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఆలేరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

*మోటకొండూర్, ప్రభాతవార్త :*

మోటకొండూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మరియు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులపై శిక్షణ : ఇఇఐ శాస్త్రవేత్తలు



*గుండాల, అక్టోబరు 20 ప్రభాతవార్త :*

ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టూట్ ఎవర్‌గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అధికార్లు నాబార్డు ఆర్థిక సహకారంతో వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని సాయనపల్లి గ్రామంలో శుక్రవారం ఫిజిటల్ సేవలద్వారా రైతుల లాభదాయకతను పెంపొందించే ప్రాజెక్ట్‌లో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించడమే కాకుండా శిక్షనను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెబైల్ అగ్రి సపోర్టు సర్వీసెస్ సేవలను అందించే వ్యాన్‌ను రైతులవద్ద ప్రదర్శించారు. రైతులకు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకత, వాతావరణ సంబంధిత సమాచార విస్తరణ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించే సదుపాయం, వ్యవసాయంలో వినియోగంపై అవగాహనతో పాటు, మార్కెటింగ్ సమాచారంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ శిరీష, ప్రసాదరావు, అభిమన్యుడు, డిఏవో తాతారావు, యరియన్న, గోపాల కృష్ణమూర్తి, సుజిత్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాజాపై ఇజ్రాయిల్ సైనిక దాడులు నిలిపివేయాలి



*గుండాల, అక్టోబరు 20 ప్రభాతవార్త :*

గాజాపై ఇజ్రాయిల్ సైనికదాడులను తక్షణమే నిలిపి వేయాలని స్వతంత్ర్యం కోసం పాలస్తీనా ప్రజలు కొనసాగిస్తున్న పోనాటాన్ని బలపన్చాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా నాయకులు, ఎంపిపి ముక్తి సత్యం, సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్‌లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎన్‌డి, ప్రజాపందా వేరువేరుగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణహోమాన్ని ముక్తకంఠంతో ఖండించాలన్నారు. గాజాలో హాస్పటల్, విద్యాలయాలపై బాంబుదాడులతో వేలాది మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నిరంకుశత్వానికి, యుద్దానికి వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలు పోరాటాలు చేస్తున్నారని ప్రపంచ దేశాలు అక్కడి ప్రజలకు మద్దతు పలకాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిపై వొత్తిడి తీసుకొచ్చి యుద్ధం ఆపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇజ్రాయిల్ రక్తం మరిగిన పులిలా గాజాపై విరుచుకపడటంతో ప్రజలను రక్తపుటేర్లలో మునిగిపోతుందని ఈ మారణహోమం ముగించేంత వరకు ప్రపంచ దేశాలు మద్దతు పలకాలన్నారు. ఈ సమావేశాల్లో వై వెంకన్న, ఈసం మంగన్న, ఈసం కృష్ణ, గడ్డం లాలయ్య, లాలు, బొర్ర వెంకన్న, తెల్లం రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంగెం వర్కట్‌పల్లి, గోకారం, జాలుకాలువ, నెమలి కాలువ, బూర్లగడ్డ, నాగారం, లింగారాజుపల్లి, నాతాళ్ళగూడెం, అక్కం పల్లి, మందాపురం, రెడ్లరేపాక, వెలువర్తి, లోతుకుంట, నర్సాయిగూడెం, యం. తుర్కపల్లి, వేములకొండ, దుప్పల్లి, నర్సాపురం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు అధ్యక్షురాలు ప్రారంభించారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, మధ్య దళారీలను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దని అన్నారు.




## సరస్వతిదేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మహాలక్ష్మి అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో ఉన్న బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి అమ్మవారి మండపంలో అమ్మవారు ఆరవ రోజు అయిన శుక్రవారం సరస్వతిదేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మండప కమిటీ ఏర్పాటు చేసిన మండప డెకరేషన్, అమ్మవారిని కూర్చోబెట్టడానికి ఏర్పాటు చేసిన ఉయ్యాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో మహిళా భక్తులకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవకమిటీ సభ్యులుగా రామా, అశోక్, అరుణ్, రామకృష్ణ, అనిల్, దత్తు, సత్తి, లక్ష్మణ్, సాయి గణేష్, చరణ్ సాయి, చెన్నై చంటి, మణి తదితరులు వ్యవహరించారు.

## రామయ్యను దర్శించుకున్న ఐఎఫ్ఎస్ అధికారి జయస్వాల్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ హైద్రాబాద్ జయస్వాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని లక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### -తహసిల్దార్ రాజారావు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాళగు మ్మూరు సారపాకలోని అక్రమ ఇసుక ర్యాంపులను గుర్తించి శుక్రవారం జిల్లా మైనింగ్ అధికారులు, పోలీసుల సహకారంతో కందకాలు తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక మట్టి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రెవెన్యూ పోలిస్ మైనింగ్ ఆధ్వర్యంలో ఎటువంటి తవ్వకాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## భద్రాద్రిలో ఘనంగా శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో శ్రీదేవీశరన్న వరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం పట్టణంలోని శిల్పినగర్‌లో కొలువై ఉన్న శ్రీదుర్గాగాయత్రి త్రిశక్తి పీఠంలో మూలనక్షత్రం సందర్భంగా గాయత్రి అమ్మవారు శ్రీజ్ఞానసరస్వతి అమ్మవారిగా దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవా రిని దర్శించుకున్నారు. అదేవిధంగా అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ఉన్న అశ్వాయుజా శుద్ధ షష్టి సందర్భంగా కనకదుర్గ అమ్మవారికి కుంకమ పూజలు, అభిషేకాలు జరిగాయి. సరస్వతి దేవీ అమ్మవారి నక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా అక్షరాభాస్యలు కూడా నిర్వహించారు. మహిళలు అందరూ కుంకుమ పూజల్లో పాల్గొని సకల శుభాలను సౌభాగ్యాలు కలిగి నిత్య సుమంగళీ యోగం కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధశర్మ, కమిటీ మెంబర్‌లు పాల్గొన్నారు.



## నలుగురిపై బైండోవర్ కేసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వచ్చే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతలకు భంగం కలుగకుండా ఉండేందుకు దుమ్ముగూడెం మండలానికి చెందిన నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసి దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం హాజరుపరిచారు. గతంలో మావోయిస్టులకు సహకరించిన సానుభూతి పరులు, కొరియర్లు తదితరులను తహసిల్దార్ ముందు హాజరుపరిచారు. రూ.1లక్ష పూచీ కత్తుతో తహసిల్దార్ వారిని బైండోవర్ నుండి విడుదల చేశారు. వచ్చే నెల నవంబర్ 30న సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు.

## సమాజంలో స్త్రీ పాత్ర చాలా గొప్పది

సారపాక, ప్రభాతవార్త:



సాకేతపురి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీదేవి అష్టాదశ 18వ సంవత్సర శరన్నవరాత్రుల సందర్భంగా ఉత్సవ మండపం వద్ద అమ్మవారికి భారతమాతకు సామూహిక హారితి కార్యక్రమం రాష్ట్ర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ప్రధాన వక్తగా షాహమీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్త్రీ అంటే అబల కాదని ఆమె ఆది పరాశక్తి అని, ఆమె తలుచుకుంటే దేనినైనా సాధించగలదని, ఈ నవరాత్రులలో అమ్మవారు శక్తిని సంపాదించుకొని, రాక్షసవహారం చేసిందని, అదేవిధంగా ప్రతి స్త్రీ మూర్తి సమాజంలో చెడును ప్రాల దోలుటకు కృషి చేయాలని, సమాజం బాగుడాలంటే కుటుంబంలో తల్లి పాత్ర చాలా ఎక్కువ ఉంటుందని, కుటుంబం ద్వారా వారి పిల్లలకు సంస్కారం నేర్పించాలని, దుర్గామాత, భారతమాత వేరు కాదని, ఈ దేశం బాగుండాలంటే స్వామి వివేకానంద చెప్పినట్లు ఒక 20 సంవత్సరాలు భారత మాతను పూజించాలని, అన్ని అసమానతలు తొలగిపోతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవికాసమితి తెలంగాణ ప్రాంత సహకార్యవాహిక సహమీర్ జ్యోతిర్మయి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార్యవాహిక మేడూరి సూర్యకుమారి, నాగమణి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## నీతి, నిజాయితీకి పట్టం కట్టండి

### -సిపిఎం పార్టీని గెలిపించండి

చర్ల, ప్రభాతవార్త :



అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు చేసే నీతి నిజాయితీ గల సిపిఎం పార్టీకి పట్టం కట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే. బ్రహ్మాచారి రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కుర్నపల్లి, బోధనెల్లి, ఎర్రభోరు గ్రామాలలో గురువారం రాత్రి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి భద్రాచలం నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్యను పరిచయం చేసి వారు మాట్లాడారు. నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్నికైనా పొదెం వీరయ్య గడిచిన ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి ఏంటని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు ఇవ్వట్లేదని చెప్పుకుంటూ కాలక్షేపం చేయడం మినహా భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు, భద్రాచలం మండలాలకు ఆయన చేసిన అభివృద్ధి శూన్యమని వారు విమర్శించారు. నోట్లు కట్టలు, మద్యం విచ్చల విడిగా పంపిణీ చేసి గెలవాలని చూసే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలను రానున్న ఎన్నికల్లో ఓడించి, నిజాయితీ, నిబద్ధతగల సిపిఎం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుర్నపల్లి సర్పంచ్ సోడి కృష్ణవేణి, బోధనపల్లి సర్పంచ్ మడవి సంధ్య, మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు పి.సమ్మక్క, మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దొడ్డి హరినాగ వర్మ, శ్యామల వెంకట్, డిప్యూటేషన్ క్యాడర్ సాంబ, కాంతారావు, కృష్ణ, సోడి నాగేశ్వరరావు, మడవి నాగేశ్వరరావు, సోమరాజు, ముత్తయ్య, నరసింహారావు, రాజాబాబు, పెద్ద ఎత్తున యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రేడింగ్ విధానం సాకుతో వివోఏలకు నిలిపివేసిన వేతనాలను చెల్లించాలి: సీఐటీయు

చర్ల ప్రభాతవార్త:

గ్రేడింగ్ విధానం తీసుకొచ్చి ఆ పేరు చెప్పి చేసిన పనిని గుర్తించకుండా ఐకేపీ వివోఏలకు వేతనాలు నిలిపివేయడం సరేంది కాదని, నిలిపివేసిన వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చర్ల మండల ఐకేపీ ఏపీఓకి వినతి పత్రం అందించడం జరిగింది. మండల వ్యాప్తంగా సుమారు పదిమంది వివోఏలకు ఆరు నెలల నుండి సంవత్సరకాలం వరకు వేతనాలను నిలుపుదల చేశారని, ఇది సరైన చర్య కాదని వెంటనే వారి వేతనాలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా వేతనాలను ఆఫ్ చేసి వీవోఏలను ఇబ్బందులకు గురి చేయటం తగదని వెంటనే వేతనాలను చెల్లించానలి డిమాండ్ చేశారు. లేనియెడల ఐకేపీ ఎపిఎం కార్యాలయం ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ఈ విషయమై ఐకేపీ ఎపిఎం స్పందిస్తూ సమస్యను ఉన్నతాధిఆకరుల దృష్టికి తీసుకెళ్లి పారిష్కారం చేస్తానని గ్రూపు సభ్యుల నుంచి రావాల్సిన అప్పుల వసూళ్ల కోసం ఏపీ ఎంతో సహా సీసీలు కూడా గ్రూపు సభ్యులని సమావేశపరిచి రికవరీల శాతాన్ని పెంచుతామని తద్వారా వేతనాలు వచ్చే విధంగా బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, చర్ల మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ దొడ్డి హరినాధ వర్మ, తెలంగాణ ఐకేపీ వివోఏ ఉద్యోగుల సంఘం విజయలక్ష్మి, చంద్రకళ, లక్ష్మి సావిత్రి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమపథకాలు అందాలంటే బిఆర్ఎస్‌తోనే సాధ్యం

-మాటూరులో పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక-కండువాలు కప్పి ఆహ్వానించిన లింగాల,కొండబాల

## '15 ఏళ్ళలో మధిరకు భట్టి చేసింది శూన్యం :చింతనిప్పు



మధిర,అక్టోబర్20(ప్రభాతవార్త)

రాష్ట్రంలో పదేళ్ళుగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమఅభివృద్ధి పథకాలను అమలుచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వానికి ప్రజల్లో మద్దతు పెరుగుతున్నదని సీడ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాటూరు గ్రామంలో వివిధ పార్టీలనుండి సుమారు 50కుటుంబాలు స్థానిక నాయకత్వం ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా లింగాల,కొండబాల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అమలౌతున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లోని అన్ని కుటుంబాలకు ఎంతో కొంత లబ్దిచేకూర్చేవిగా ఉండడం, వీటిని తిరిగి అందరికి అందేందుకు కృషిచేయాలంటే బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమన్నారు. దీనిని విశ్వసించి ప్రజలు పెద్దఎత్తున్న పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో మూడోసారి కెసిఆర్ సిఎం కావడం తధ్యమన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రసుత్తం జరుగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్ధి ని గెలిపించడం ద్వారా రాష్ట్రంలో సిఎం కెసిఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీకి చెందిన ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'15ఏళ్ళలో మధిరకు భట్టి చేసింది శూన్యం : గడిచిన 15ఏళ్ళకాలంలో మధిర ఎమ్మెల్యేగా ఉన్న భట్టివిక్రమార్క ఈప్రాంతాభివృద్ధికి ప్రజలకు చేసింది శూన్యమని బిఆర్ఎస్‌పార్టీ యువజన విబాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య అన్నారు. మధిరలో యువజనవిబాగం ఆధ్వర్యంలో రెడ్డిగార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఏనాడూ పూలమాలకూడా వేయని భట్టికి ఈప్రాంతంలోని కమ్మసామాజికవర్గంలోని పలువురు మద్దతునివ్వడంను తీవ్రంగా తప్పుపట్టారు.. తాళ్ళూరిహరీష్, కూనానరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్ధి లింగాలకమల్‌రాజ్, విత్తనాభివృద్ధిసంస్థ ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, తదితరులున్నారు.




### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మోతె, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సిరికొండ, సొసైటీ, సర్వారం సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రబుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తాసిల్దార్ ప్రకాష్‌రావు అన్నారు. శుక్రవారం సిరికొండ సొసైటీ ఆధ్వర్యంలో సిరికొండ, నామవరం స్టేజి సెంటర్, నామవరం, సర్వారం సొసైటీ ఆద్వర్యంలో ఉర్లుగొండ, తుమ్మగూడెం, నేరడవాయి గ్రామల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్‌కు 2203, బిగ్రేడ్‌కు 213 చెల్లించడం జరుగుతుందని అన్నారు. వడ్లల్లో తాలు, మట్టి పెల్లలు లేకుండా 17శాతం ఉంటే ప్రభుత్వం మద్దతు ధర అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓలు బాణాల అనంతరెడ్డి, ఉపేందర్, సిబ్బంది శ్రీను, సతీష్, మదు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### 200మంది కార్యకర్తలతో కాంగ్రెస్‌లో చేరిక

పెద్దవూర, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

మండలంలోని పర్వేదుల గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి 200మంది అనుచరులతో శు క్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్ధి కుందూరు జయవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో పర్వేదుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దండ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర ఏండ్ల కాలంలో గ్రామాభివృద్ధి కోసం తన సొంత డబ్బులు ఖర్చు చేసినప్పటికి ఇప్పటికి బిల్లులు రాక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నాన్నారు. గ్రామంలో దళితబందు, బిసిబందు, గృహలక్ష్మి వంటి పథకాలను ఎమ్మెల్యే పేదలకు కాకుండా వేరే వారికి ఇవ్వడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలకు పథకాలు అందకపోవడంతో మానసిక క్షోభకు గురై వారికి ఏమి సమాధానం చెప్పలేక పార్టీ మారుతున్నట్లు తెలిపారు.

**వచ్చేది మన ప్రభుత్వమే:**

వచ్చేది మన ప్రభుత్వమే అని కుందూరు జానారెడ్డి అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని అయినప్పటికి టిఆర్ఎస్‌కు ప్రభుత్వం కట్టబెట్టితే తొమ్మిదేండ్ల కాలంలో మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి రాజ్యమేలిందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఇవ్వలేదన్నారు. నిరుదో ్యగ భృతి, రుణమాఫీ ఇస్తానని చెపి ్ప ఏ ఒక్కటి కూడా అమలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. 40రోజులు ఓపిక పడితే వచే ్చ మన ప్రభుత్వంలో ప్రతి ఒక్క మహిళలకు రూ.2500లతో పాటు, ఇండ్లు లేని వారికి రూ.5లక్షలతో ఇండ్లు ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500లకే ఇస్తామని, నిరుద్యోగలకు ఆయా శాఖలలో ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూందురు రఘువీర్‌రెడ్డి, మాజీ జడ్పీవైస్‌చైర మ్రన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌నాయక్, దండ రంగారెడ్డి, శ్రీరాములు, పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఒక్కసారి ఆశీర్వదించండి.

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఆలేరులో ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమిచ్చి ఆశీర్వదించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలం గంధమల్ల, ఇంద్రనగర్, వీరారెడ్డిపల్లి, ఎస్టీ బండల్, కోనాపూర్, ఇబ్రహీంపూర్, దత్తాయపల్లి, వేల్పుపల్లి, వెంకటాపూర్, మల్కాపూర్, బిలియా తండా గ్రామాల్లో మొదటి విడత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పది సంవత్సరాల కాలం గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలను నెరవేర్చలేదని, తెలంగాణ కోసం విద్యార్థులు, సకల జనులు ఆత్మబలిదానాలను చూసి చెల్లించి తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన నాయకురాలు సోనియాగాంధీ అని అన్నారు. ఆరు గ్యారెంటీ స్కీం పథకాన్ని గెలవగానే అమలు చేస్తామని అన్నారు. కేసిఆర్ మాటల మనిషి అని చేతల్లో లేదని, రాష్ట్రం అప్పుల మాయమైపోయిందనిన్నారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆలేరులో ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆలేరును అన్ని విధాలుగా అభివృద్ది చేసి చూపిస్తామని అన్నారు. అధికారంలో లేకున్నా ఆపద సంపదల్లో ఆదుకున్నానని ఒక్కసారి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

# దసరాకు సిద్దమవుతున్న దశకంరుడి కటౌట్లు

### కటౌట్ల తయారీ బిజీలో యువకులు

గూడూరు, , ప్రభాతవార్త

దసరా అంటే ఒకప్పుడు బొ ్రడాయి పూజలు...కానీ ఇప్పుడు మిరిమిట్లు కొలిపే బాణాసంచాతో రావణాసురుడి కటౌట్లు పేల్చివేయడం...గత కొన్ని సంవత్సరాలుగా ఈ వేడుకలు జనాలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. విజయదశిమి అంటే చెడుపై మంచి సాధించిన విజయంగా చెప్పుకునే సందర్భంగా లోక కంఠకుడైనా రావణాసురుడిని దుష్ట సంహారంలో భాగంగా శ్రీరాముడు సంహరించిన ఘట్టాన్ని ఈ వేడుక ద్వారా ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన రావణాసుర వధ ఘట్టాలు క్రమేపి గ్రామగ్రామాన వ్యాపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా దసరా పర్వదినం సందర్భంగా ఈ వేడుక కనువిందు చేయనుంది. ఇందుకొరకు రావణుడి కటౌట్ల తయారీలో నిర్వాహకులు నిమఘ్నమయ్యారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో దసరా రోజు రవాణసంహార వేడుక అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వుస్తున్నది. ఏటేటా ఈ ఉత్సవాలను రెట్టించిన ఉత్సాహంతో నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం రూ.4.50లక్షల అంచనా వ్యయంతో దసరా వేడుక నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకున్న నిర్వాహకులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. హిందూ ఉత్సవ సమితి, స్థానిక గ్రామపంచాయతిల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తుండగా రావణుడి కటౌట్ల తయారీని కొనసాగిస్తున్నారు. ఈనెల 23న దసరా పర్వదినం జరుపుకోనున్న క్రమంలో ఆరోజు రాత్రి సమయంలో స్థానిక అంగడి మైదానంలో నిర్వహించే ఈ వేడుకలో 40 అడుగుల రావణుడి కటౌట్‌ను బాణాసంచాతో పేల్చివేసేందుకు అన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక శివాలయ ప్రాంగణంలో కటౌట్ల తయారీ చేపట్టారు. స్థానికంగా రావణుడి కటౌట్లు బాగా తయారు చేస్తారనే పేరుతో బయటి మండలాలు, గ్రామాల నుండి కూడా నిర్వాహకులు గూడూరు వైపే చూస్తుండడంతో కటౌట్ల తయారీ సంఖ్య ఏటేటా పెరుగుతున్నది. కనిష్టంగా 20 అడుగుల నుండి గరిష్టంగా 40 అడుగుల ఎత్తుతో ఈ కటౌట్లు తయారు చేస్తున్నారు. ఇందుకొరకు వెదురు, పేపర్ ఎక్కువగా వాడుతారు. పది తలలతో కొట్టొచ్చినట్లుగా కనిపించే విధంగా కటౌట్ల తయారీకి యువకులు శ్రమిస్తున్నారు. ఈ సందర్భంగా కటౌట్ల తయారీ భాధ్యత నిర్వహిస్తున్న బొల్లికొండ రాజుగౌడ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం తమ ఆధ్వర్యంలో 12 భారీ కటౌట్లు తయారు చేస్తున్నట్లు తెలిపారు.

# స్థానికుడిని ఆశీర్వదించి గెలిపించండి

### -కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :

వలిగొండ మండల కేంద్రానికి చెందిన నన్ను ఒక్కసారి ఆశీర్వదించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించండని డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మండల ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో మత్స్యగిరిగుట్ట దేవస్థానంలోని మత్స్యగిరిశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను ఇంటింటికి వివరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు ఆయనకు డోలు వాయిద్యాలతో దేవస్థానంలో స్వాగతం పలికారు. ఇంటింటా 6 గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా వెంకటాపురం, వేములకొండ, మద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి, గురునాత్‌పల్లి గ్రామాలలో పర్యటించి ఇంటింటికి కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను వివరించారు.

ఈ సందర్భంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. పక్క నియోజకవర్గం అతనిని రెండు సార్లు గెలిపిస్తే ఏమి చేశాడని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, తప్ప ఏమైనా చేశాడా అభివృద్ధి అంటే అదేనా అని, 10 సంవత్సరాల కాలంలో అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై ఎన్నడైనా మాట్లాడిండా, అలాంటి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించి స్థానికుడినైన నన్ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి చేయాలంటే పదవి కావాలి, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మన మండలాన్ని అన్ని హంగులతో, అన్ని మౌళిక వసతులు కల్పిస్తానని, మన ప్రాంతానికి ప్రభుత్వ ఆసుపత్రులు, డిగ్రీ కళాశాలల ఏర్పాటు వెంటనే చేయిస్తానని హామీ ఇచ్చారు. మండల ప్రజలంతా కలిసికట్టుగా ఉండి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, వలిగొండ సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమరయ్య, పసల జ్యోతి, విజయానంద్, నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, బత్తిని సహదేవ్, లింగయ్య, సైదులు, గరిసె రవి, ఆయా గ్రామాల, గ్రామశాఖల అధ్యక్షులు, మహిళలు, కాంగ్రెస్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.




## వార్డుల్లో సమస్యలు విలయతాండవం

**- ప్రజలకు తీరని కష్టాలు... అవకాశం ఇస్తే పోరాడుతా**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్**

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, అవకాశం ఇస్తే పరిష్కారానికి కృషి చేస్తామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 1వ వార్డు,



2వ వార్డు, 3వ వార్డుల్లో కొనసాగింది. అనంతరం పర్యటనలో తిష్టవేసి ఉన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈసారి అవకాశం ఇస్తే ఖచ్చితంగా ప్రజలకు మేలు చేస్తామని, సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శరత్, వినయ్, సోను, కోళ్లపుడి ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం మున్సిపాలిటీలోని పార్టీ కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. మూడు గంటల సేపు చర్చించి ఎమ్మెల్యే వనమా విజయానికి అందరూ అంకితభావంతో కృషి చేయాలని, కలిసికట్టుగా ఐకమత్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు.

## లాభాల వాటా బోనస్ చెల్లింపుపై హర్షం : మాధవ్‌నాయక్

*కొత్తగూడెం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

సింగరేణి కార్మికుల ఐక్య పోరాటం ముందు కేసీఆర్ సర్కార్ కుట్రలు ఫలించలేదని, లాభాల వాటా బోనస్ చెల్లింపుపై బీఎంఎస్ నేత మాధవ్‌నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 16న చెల్లించాల్సిన లాభాల వాటా, బోనస్ ఎన్నికల కోడ్ కారణంగా నిలిపివేయడం సరికాదని, ఎన్నికల కోడ్ నెపంతో నిలిపివేసే ప్రయత్నం చేశారని, కానీ బీఎంఎస్, ఇతర కార్మిక సంఘాలు యాజమాన్యంపై తీవ్రమైన వ్యతిరేకతతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వివరకు యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి: ఎమ్మెల్యే వనమా

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



ప్రతీ కార్యకర్త ఎన్నికల ప్రచారంలో సైనికుడిలా పనిచేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించి చర్చించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, ఎంపీటీసీ కొల్లు పద్మ, నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, వట్టికొండ సాంబ శివరావు, లగడపాటి రమేష్, కాసుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కొల్లు పద్మ

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువైన అమ్మవారిని శుక్రవారం ఎంపీటీసీ కొల్లు పద్మ దర్శించుకున్నారు. స్థానిక మహిళలతో కలిసి కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిండునూరేళ్ల పసుపు కుంకుమలతో, పిల్లాపాపలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

## కేసీఆర్ పథకాలు రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష

*పాల్వంచ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న పథకాలు శ్రీరామరక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాత పాల్వంచలోని తన నివాసంలో శుక్రవారం పాల్వంచ పట్టణ, మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పేదల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని, వారి సంక్షేమానికి అనేక పథకాలు చేపడుతున్నారని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసునతన్న తనను ప్రజలు మరోసారి ఎన్నుకునేలా కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ 5వ తేదీన కొత్తగూడెం రానున్నాయని, ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కొత్వాల శ్రీనివాసరావు, బరపటి వాసుదేవరావు, ఎంపీపీ సరస్వతి, వైస్ ఎంపీపీ గురవయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మర్డర్ కేసులో నింధితురాలికి జీవితఖైదు

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగభూపాలెం గ్రామంలో 19.01.2020న కాకటి శ్రీను అనే వ్యక్తికి భార్య సరస్వతి భోజనంలో విషం కలిపి హత్యకు పాల్పడిన విషయంలో ఫిర్యాదు అందుకున్న సుజాతనగర్ పోలీసులు విచారణ చేపట్టి కోర్టుకు అన్ని సాక్షాధారాలను సమర్పించారు. ఈ కేసులో పూర్వాపరాలు పరిశీలించిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్ నింధితురాలైన సరస్వతికి జీవితఖైదుతో పాటు రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసులో నింధితురాలికి శిక్షపడే విధంగా కృషి చేసిన డీఎస్పీ రెహమాన్, విచారణాధికారిగా వ్యవహరించిన అప్పటి చుంచుపల్లి సీఐ అశోక్, పీపీ రాధాకృష్ణ, కోర్టు డ్యూటీ అధికారి హెచ్‌సీ లచ్చు, లైజన్ ఆఫీసర్ వీరబాబులను ఎస్పీ వినీత్ అభినందించారు.

## కేంద్రం పథకాలపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్‌కు బుద్ధిచెప్తాం

*పాల్వంచ, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అబద్ధపు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తామని, బీజేపీ సత్తా ఏంటో చూపిస్తామని జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మరోమారు మోసపోవడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా లేరని, ఈ సారి కేసీఆర్ ప్రభుత్వం మాటలే తప్ప వాస్తవ రూపంలో అభివృద్ధినద చేయలేదని ప్రజలు తెలుసుకొని ఓట్లు వేసేందుకు కూడా ముందుకు రారని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించలేక కేంద్రంపై పడి ఏడవటం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో మానుపురి ప్రభాకర్, గంధం ప్రసాద్‌గౌడ్, మాలోత్ ప్రశాంత్ నాయక్, మాదారపు లక్ష్మణ్, బత్తుల వెంకటేశ్వర్లు, జట్టి అజయ్, నవీన్, వినోద్‌లు పాల్గొన్నారు.

## ర్యాండమైజేషన్ పద్ధతిలో నియోజకవర్గాలకు ఈవీఎంలు కేటాయింపు

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*



ర్యాండమైజేషన్ పద్ధతిలో ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం ఈవీఎంలు నియోజకవర్గాలకు కేటాయించినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఈవీఎంలు కేటాయించారు. జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు రిజర్వులో ఉండే విధంగా కేటాయించినట్లు చెప్పారు. ఈవీఎంలు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన విధంగా ఆ జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేసి ముట్టినట్లు రశీదు తీసుకోవాలని ఎన్నికల విభాగం పర్యవేక్షకులకు సూచించారు. ప్రాథమిక చెకింగ్ అనంతరం శనివారం నియోజకవర్గ కేంద్రాలకు పంపనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ కేంద్రాల్లో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో అత్యంత భద్రత మధ్య స్ట్రాంగ్ రూములో భద్రపర్చనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు రూ.40 లక్షల లోపే ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ వినీత్, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణపై సమీక్ష

**- రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్‌కుమార్**

*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 20 - ప్రభాతవార్త:*

ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు నిర్వహణ తదితర అంశాలపై శుక్రవారం రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్‌కుమార్ జిల్లా ఎన్నికల అధికారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహణకు అదనంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహనకు 7 వేల మంది వరకు సిబ్బంది అవసరం ఉందని, ఇప్పటికే 6300 మందిని కేటాయించామని, వారి డేటా ఎంట్రీ చేయడం జరిగిందని, మిగిలిన 700 మంది వివరాలు నమోదు చేయాల్సి ఉందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు ఉన్నారు.

# కార్యకర్తలు లోపాలు సరిదిద్దుకుని సమిష్టిగా ముందుకెళ్లాలి

**-మెచ్చా గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి**

**-ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు**



*ములకలపల్లి, అక్టోబర్ 20 (ప్రభాతవార్త) :* కార్యకర్తలు చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని లోపాలు అనేవి లేకుండా సమిష్టిగా ముందుకెళ్లాలని ఖమ్మం ఎంపీ లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ములకలపల్లిలోని బీఆర్ఎస్ నాయకులు శెనగపాటి సీతారాములు నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ నామా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, నియోజకవర్గంలో ఎమ్మెల్యే మెచ్చా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ప్రచారంలో సైనికుల్లా పనిచేయాలన్నారు. మండల నాయకత్వం కార్యకర్తలను కలుపుకుని పోవడంలేదని కొందరు కార్యకర్తలు ఎంపీ నామా దృష్టికి తీసుకువెళ్లగా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతుంటాయని...మీరంతా కలిసి ఆ సమస్యను అధిగమించి మీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చాను గెలుపించుకోవాల్సిన బాధ్యత మీదేనని. ఏ సమస్య ఉన్నా నేరుగా నాకు ఫోన్ చేసి అడవవచ్చని..మీకు ఏ నష్టం, ఇబ్బంది లేకుండా చూసుకుంటామన్నారు. గతంలో వేసిన బూత్ కమిటీలు కాకుండా అందరినీ సమన్వయం చేసుకుని కొత్తగా బూత్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మెచ్చా చేసిన అభివృద్ధిని ప్రతి గడపకూ తీసుకువెళ్లి మండలంలో అత్యధిక మెజార్టీ కోసం కార్యకర్తలు కృషిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తలందరూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, అందరూ సమిష్టిగా ముందుకుసాగితేనే పార్టీ గెలుపుతో పాటు అభ్యర్థిగా నేను విజయం సాధిస్తానని...అందరికీ నేను అండగా ఉంటానని కార్యకర్తలెవరూ అధైర్యపడవద్దు...మనస్థాపానికి గురికావద్దన్నారు. మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని, తనకు మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయం కావడంతో కార్యకర్తలు అలక ప్రదర్శించి ఎంపీ నామా సమావేశానికి హాజరుకాలేదు. మండలంలో కార్యకర్తలు, నాయకులకు మధ్య అసంతృప్తి ఎదురైందని...కొందరు కార్యకర్తలు ఈ సమావేశానికి రాకపోవడంతో తేటతెల్లమైనట్లు స్పష్టంగా కనిపించింది. ఇదే పరిణామాలు చోటుచేసుకుంటే ముున్ముందు బీఆర్ఎస్ గెలుపు మాట ఎలా ఉన్నా ప్రతిపక్షాల అభ్యర్థులు ఇక్కడ పాగా వేసి గెలుపును సునాయాసంగా చేజిక్కించుకుంటారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎంపీపీ మట్ల నాగమణి, రైతుబంధు ఉమ్మడి జిల్లా కన్వీనర్లు నల్లమల వెంకటేశ్వరరావు, రావు జోగేశ్వరరావు, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి జడ్పీటీసీలు పైడి వెంకటేశ్వరరావు, లావణ్య, మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, ఎంపీటీసీ మెహరామణి, సర్పంచ్‌లు కారం సుధీర్, బైటి రాజేష్, గొల్ల పెంటయ్య, కీసరి శ్రీనివాసరావు, సున్నం సుధాకర్, సున్నం సుశీల, సవలం సుజాత, వాడే నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో పోలీసుల విస్తృత తనిఖీలు

*ఆళ్లపల్లి అక్టోబర్ 20(ప్రభాతవార్త):*



మండలకేంద్రంలో ఎలక్షన్ కోడ్ బాగంలో పోలీసు లు ముమ్మ రంగా తనిఖీలు చేపట్టడం తో శుక్రవారం అనం తోగు గ్రామంవద్ద ఎస్ఐ రతీష్ తన సిబ్బందితో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తుండగా. ఇద్దరు వ్యక్తులవద్ద 550000 రూ నగదును స్వాదీనం చేసుకున్నారు. ఎలక్షన్ కోడ్ అమలు కావడంతో పోలీలులు విస్తృత తనికీలకు అప్రమత్తమయారు.ఎక్కడికక్కడ వాహనాలను తనిఖీలు చేస్తూ నగదుకు ఎటువంటి ఆదారాలు లేకపోతే 50000 వేల రూపాయలకు మించి ఎక్కవ నగదు ఉంటే స్వాదీనం చేసుకుంటున్నామని నగదు సంబందించిన సరైనా పత్రాలు చూపించాలని ఎన్నికల కోడ్ ఎవరైనా ఉల్లంగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ రతీష్ అన్నారు.స్వాదీనం చేసుకున్న నగదు ఎన్నికల స్కాడ్ గుండాల ఆళ్లపల్లి అదికారి ఏఈ గణేష్ తెలియజేయడంతో ఘటన స్థలాని చేరుకొని నగదు సంబందించినవి ఎలువంటి ఆదారాలు లేకపోవడంతో సోదీనం చేసుకున్న నగదును మెజిస్ట్రెట్ తాశీల్దార్ కార్యాలయానికి అప్పగించడం జరిగిందన్నారు. నగదుకు సంబందించిన బాద్యులు 24 గంటలలోపు నగదును సంబందించిన పత్రాలు చూపించి తీసుకవెల్లవచ్చని వారు అన్నారు.

## రజాక్‌ను పరామర్శించిన ఎంపీ రవిచంద్ర

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 20 - (ప్రభాతవార్త):*



రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కొత్తగూడెం 14వ వార్డు కౌన్సిలర్ అఫ్జల్ ఉన్నీసా బేగం నివాసానికి శుక్రవారం వెళ్లారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న ఆమె భర్త, బీఆర్ఎస్ నేత రజాక్‌ను పరామర్శించారు. నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్తలు సర్దార్ పుటం పురుషోత్తంరావు, విష్ణుమూర్తి, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు ధర్మరాజు, పరమేష్ యాదవ్, బీమా శ్రీధర్, యూసుఫ్, రావి రాంబాబు, జానీ, యాకూబ్ తదితరులు ఉన్నారు.

## పాలస్థీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ నల్లబ్యానర్, పిల్లలతో ఎన్డీ నిరసన

*ములకలపల్లి, అక్టోబర్ 20 (ప్రభాతవార్త) :* పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ దాడిని ఖండించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గుట్టగూడెంలో నల్లబ్యానర్, పిల్లలతో కలిసి నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ములకలపల్లి సబ్‌డివిజన్ కార్యదర్శి కుంజా కృష్ణ మాట్లాడుతూ ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాను ఆక్రమించుకోవడం కోసం చేస్తున్న దురా క్రమణ యుద్ధాన్ని ఆపాలని సీపీఐ ఎంఎల్ న్యూడె మో క్రసీ కోరుతుందని, ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకుని ప్రపంచశాంతిని నెలకొల్పాలన్నారు. ఇజ్రాయిల్ దురాక్రమంగా పాలస్తీనాలను ఆక్రమించుకోవడం కోసం విద్యాసంస్థలు, వైద్యశాలలపై బాంబులదాడితో అనేక మంది చిన్నారులను బలిగొంటుందని ఈ చర్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. దాడిలో గాయపడిన వారికి మందులు, ఆహారం కనీస సౌకర్యాలు కల్పించాలని ఐక్యరాజ్యసమితిని కోరారు. నాయకులు సవాళ్ల ఆదినారాయణ, సరస్వతి, కృష్ణవేణి, వంకా కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ పిల్లలకు పలకల పంపిణీ

*జూలూరుపాడు, అక్టోబర్ 20 - (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని అనంతారం అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు శుక్రవారం అదే గ్రామానికి చెందిన కొదుమూరి భానుప్రకాష్ పలకలు పంపిణీ చేశారు. మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని మనుమడు దేవిశెట్టి శ్రీతన్ గుప్తా చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీతన్ తల్లిదండ్రులు శివ, ఐశ్వర్యలు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఆన్‌లైన్ ద్వారా పోస్టాఫీస్ పథకాల సేవలు

*జూలూరుపాడు, అక్టోబర్ 20 - (ప్రభాతవార్త):*



ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా పోస్టాఫీస్ పథకాల సేవలు పొందే వీలు కల్పించడం జరిగిందని, ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతోనే ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని కొత్తగూడెం పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజితీకుమార్ చౌదరి అన్నారు. మండలంలోని కాకర్ల బ్రాంచి పోస్టాఫీస్‌లో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలంతో పాటు పోస్టాఫీస్‌లలో కూడా పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్‌లైన్ ద్వారా పోస్టల్‌కు సంబంధించిన అన్ని పథకాల సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ఆర్ఎంపీ ప్రసాద్, రాధాకృష్ణ, రమేష్, పోస్టల్ మెయిన్ ఓవర్సీస్ సత్యనారాయణ, రాజేందర్ నాయక్, కాకర్ల బీపీఎం ఉజ్మా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 20 - (ప్రభాతవార్త):*



దసరా పండుగ శుభ సందర్భంగా ప్రజలు కుటుంబ సమేతంగా మార్కెట్‌లో షాపింగ్ ఇతరత్రా అవసరాలతో బయటకు వస్తుంటారని, ఇలాంటి సమయంలో మార్కెట్‌లో కానీ, మెయిన్‌రోడ్‌లో కానీ ఎక్కువ రద్దీగా ఉండటం జరుగుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో వాహనదారులు ప్రజలకు ఎటువంటి ఆటంకాన్ని కలగనీయకుండా చూసుకోవాలని ట్రాఫిక్ ఎస్సై నరేష్ తెలిపారు. ముఖ్యంగా సూపర్‌బజార్, గణేష్ టెంపుల్, పాత బస్‌డిపో, ఆటో రిక్షా నడిపే వారు రోడ్లపై మీద వాహనాలను నిలపకుండా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సెల్‌ఫోన్‌ను అందజేసిన పోలీసులు

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 20 - (ప్రభాతవార్త):*



గత నెల 25వ తేదీన తన మొబైల్‌ను అండర్‌బ్రిడ్జి సమీపంలో ఎంజీరోడ్ వదనద పోగొట్టుకున్నానని సందీప్ అనే వ్యక్తి సీఈఐఆర్ ద్వారా ఫిర్యాదు చేశాడు. స్పందించిన పోలీసులు వెంటనే ఆ మొబైల్‌ను ట్రేస్ చేసి అతనికి అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మురళి చేతుల మీదుగా ఆ ఫోన్‌ను శుక్రవారం రాత్రి సదరు వ్యక్తికి అప్పగించారు.

# కొత్తగూడెంలో బీఆర్ఎస్ ఐకమత్యంతో ముందుకు సాగుతుంది

**- కౌన్సిలర్లు, నాయకులతో భేటీ అయిన ఎంపీ రవిచంద్ర**



**కొత్తగూడెం, అక్టోబర్ 20 – ప్రభాతవార్త:** కొత్తగూడెంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగుతున్నామని, చిన్న చిన్న అభిప్రాయ బేధాలను సరిచేయడం జరిగిందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నిర్ణయించిన బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఘన విజయానికి తామంతా అంకితభావంతో ముందుకు సాగుతామన్నారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎనినకల ఇంచార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. సుమారు 3 గంటల సేపు చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బీమా శ్రీధర్ మాట్లాడుతూ... కేసీఆర్, రవిచంద్రల నాయకత్వంలో వెంకటేశ్వ రరావు గెలుపునకు తామంతా కలిసికట్టుగా చిత్తశుద్ధితో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## ఐశ్వర్యలక్ష్మీ అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో



భాగంగా 6వ రోజు అమ్మవారు శుక్రవారం ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అష్టోత్తర శతనామావళి, కుంకుమార్చన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే లక్ష్మీనగరం గ్రామంలోని వెలసి ఉన్న కనకదుర్గమ్మ వారి దేవాలయంలో మూలనక్షత్రం సందర్భంగా అమ్మవారు సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సరస్వతి పూజా తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దుమ్ముగూడెం మండలంలోని నడికుడి వద్ద శ్రీకాళికాదేవీ అమ్మవారి దేవాలయం, దుమ్ముగూడెంలోని శ్రీఆతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ములకపాడు, బండిరేవు తదితర గ్రామాలలో మండపాల్లో వెలసి ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రకాశం స్టేడియంలో వైభవంగా సింగరేణి బతుకమ్మ సంబురాలు



**కొత్తగూడెం, అక్టోబర్ 20 – ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రకాశం స్టేడియంలో శుక్రవారం రాత్రి సింగరేణి బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. సేవా సమితి సభ్యులు, మహిళలు ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్, ఆయన సతీమణి కల్యాణి శ్రీనివాస్, డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయన సతీమణి సునీతా వెంకటేశ్వరెడ్డి, జీఎం పర్సనల్ బసవయ్య, అంజలి వెంకటేశ్వరరావులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విజేతలుగా



నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, జీఎం ఈఈ కవితా నాయుడు, ఏజీఎం కే.శ్రీనివాసరావు, డీజీఎంలు రాజీవ్‌కుమార్, వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవైపీఎంలు సుశీల్‌కుమార్, శివకుమార్, నాగేశ్వరరావు, జీకే కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**-ఎంపీటీసీతో పాటు ఇద్దరు సర్పంచ్‌లు, వార్డుమెంబర్‌లు చేరిక**

**-మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు ఎమ్మెల్యే సమక్షంలో చేరిక**

**-బీఆర్ఎస్ పార్టీని వీడిన పలువురు ప్రజాప్రతినిధులు**






**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీకు చెందిన ఒక ఎంపీటీసీ ఇద్దరు సర్పంచ్‌లు, పలువురు వార్డు మెంబర్‌లతో పాటు దుమ్ముగూడెం రైతు బంధు సమితి అధ్యక్షుడు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీపై అసంతృప్తితో ఆ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న నర్సాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ వర్సా శివరామకృష్ణ, గంగోలు గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం చంద్రశేఖర్, దుమ్ముగూడెం రైతు బంధు సమితి అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇదిలా ఉండగా పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకు రాజీనామా చేశారు. అనంతరం భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అలాగే గంగోలు గ్రామపంచాయతీలోని పలు వార్డుమెంబర్‌లు పర్ణశాల గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సవలం భద్రయ్య, పలువురు వార్డు మెంబర్‌లు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ .. వచ్చే ఎన్నికల్లో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య రెండవ సారి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో తగిన ప్రాధాన్యత, గుర్తింపు లేకపోవడం వల్ల ఆ పార్టీకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు (అబ్బులు), తోటమళ్ళ సంగీతరావు, లంకా శివకుమార్, పలువురు దుమ్ముగూడెం మండల నాయకులు పాల్గొన్నారు.



## అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ నందు దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీఓంకారేశ్వరి ఆలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆయలంలో పూజలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వీసం కృష్ణయ్య, డి. వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, శ్రీనివాసచారి, మధునాయక్, వీరభద్రుడు, శ్రీనివాసరావు తదితరులుపాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్ రాజు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరి యాలో సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సి. శశిధర్‌రాజు శుక్రవారం పర్యటించారు. తొలుత ఈ పర్యటనలో భాగం గా ఏరియాలోని సె క్యూరిటీ చెక్ పోస్టుల్లో రికార్డులు పరిశీలించి ఆస్తులు కాపాడేందుకు తీసుకుంటున్న జాగ్రత్తలు, చర్యలను తెలుసుకున్నారు. అనంతరం ఏరియా అధికారులు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసం సి. శశిధర్ రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, ఏరియా అధికారులు రవీందర్, వెంగళరావు, షబ్బీరుద్దీన్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఖాతాల్లో లాభాల వాటా జమచేసిన యాజమాన్యం



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 20 – ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం కార్మికుల బ్యాంకు ఖాతాల్లో శుక్రవారం రూ.711 కోట్ల లాభాల వాటాను జమ చేసిందని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రంలు చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాలు రూ.2222 కోట్ల నుంచి 32 శాతం కార్మికులకు చెల్లించాలని సీఎం కేసీఆర్‌ను టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, మల్లయ్య, ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో ఇప్పించారని అన్నారు. ఇందుకు యాజమాన్యం కూడా అంగీకరించిందని, ఈ నేపద్యంలో కార్మికుల ఖాతాల్లో జమ చేసిందని అన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందించాం

**-మీ అందరి అభివృద్ధి బాధ్యత నాది**
**-24వ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులతో సహా ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి తన శక్తి మేరకు అందజేశానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధి బాధ్యత తనదేనని, తనను మరొకసారి నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మం కార్పొరేషన్ 24వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. చెప్పింది చేసి చూపించిన ప్రభుత్వం అని అన్నారు. ఇక్కడ ఒక కార్పొరేటర్ కేవలం తమ స్వార్ధం కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళడం జరిగిందని, పోయింది వ్యక్తి మాత్రమే అని, పార్టీ నాయకులు, కార్యకర్తలు మనతోనే ఉన్నారని వెల్లడించారు. ఎవరు అభివృద్ధి చేస్తారు, ఇప్పటి వరకు ఎవరు అభివృద్ధి చేశారో అన్ని ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. ప్రతి పేద కుటుంబానికి ఒక్కో వ్యక్తికి ఆరు కేజీల సన్న బియ్యం, కేసీఆర్ భీమా రూ.5లక్షలు, ఆ రక్ష పథకం రూ.5లక్షల నుండి రూ.15లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకం, ప్రతి పేదవాడికి విద్యా, వైద్యను అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. డివిజన్ నాయకుడు రెహమాన్ ఆధ్వర్యంలో జరిగి సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్‌లు మక్బూల్, దాదే అమృతమ్మ, నాయకుడు పిల్లి విజయ్ పాల్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సూరపనేని శేషగిరి బాబు, యూత్ అధ్యక్షుడు పేశెట్టి మనోహర్, మైనార్టీ నాయకుడు తాజ్‌ఉద్దీన్, యూత్ సెక్రటరీ అనిల్, యూత్ వైస్ ప్రెసిడెంట్ అస్లాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కడారి వెంకన్న, ఎస్సీ సెల్ సెక్రటరీ చందు, నాయి బ్రాహ్మణ సంఘం వైస్ ప్రెసిడెంట్ గాద శీను, డివిజన్ బీసీ సెల్ సెక్రెటరీ రేగళ్ల నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు రామలక్ష్మి, నాగలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కవిత, మైనార్టీ సెక్రటరీ అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారం

**-మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చనలు**
**-విద్యుత్ కాంతులతో అమ్మవారి రథోత్సవం**
**-శోభా యాత్రను ప్రారంభించి పాల్గొన్న మంత్రి పువ్వాడ దంపతులు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుట్ట బజార్‌లోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వాసవీ మాత శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారముతో దర్శనమిచ్చారు. మహిళా భక్తులచే నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలు కార్యక్రమంలో మంత్రి దంపతులు పువ్వాడ అజయ్‌కుమార్, వసంత లక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం మేళతాళములతో విద్యుత్కాంతి దీపాల మధ్య అమ్మవారి వెలుగొందారు. అశేష భక్తజన సందోహంతో, మాలధారణ వాసవి మాతలతో నగర సంకీర్తన, మహిళల కోలాట ప్రదర్శనలతో అమ్మవారి రథోత్సవ శోభాయాత్రను మంత్రి పువ్వాడ ప్రారంభించి పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో మేయర్ పునుకొల్లు నీరజ, పగడాల నాగరాజు, వేములపల్లి వెంకన్న బాబు, ఆలయ కమిటీ అధ్యక్షులు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దేవత అనిల్ కుమార్, కోశాధికారి కొత్తమాసు హేమ సుందరరావు, ఉపాధ్యక్షులు గోళ్ళ భాస్కరరావు, బిజ్జల ఈశ్వర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేశరశెట్టి పూర ణచందర్‌రావు, మద్ది వెంకట వీరభద్రరావు, సహాయ కార్యదర్శి చెరుకూరి శ్రీని వాసరావు, అనుమోలు రమేష్, యర్రమళ్ళ సుదర్శన్ రావు పాల్గొన్నారు.



# వ్యాపార కాంక్షతో సామ్రాజ్యవాదులు చేస్తున్న యుద్ధోన్మాదాన్ని ఖండించండి

**-ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దగ్ధం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
వ్యాపార కాంక్షతో సామ్రాజ్య వాదులు చేస్తున్న యుద్ధన్మాదాన్ని ఖండించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మంలో ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. టెర్రరిజం పేరుతో ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా దేశంపై దూరక్రమణ దాడులు దారుణం అన్నారు. ఐక్యరాజ్యసమితి నిబంధనలను గాలికి వదిలి పేద దేశలను బలితీసుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా యుద్ధాలను అపివేసి పాలస్తీనా ప్రజలకు ఆహారం, వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, శిరోమణి, మంగతాయి, ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝూన్సీ, కే.శ్రీనివాస్, కొల్లేటి నాగేశ్వరరావు, శోభ, కే.శ్రీనివాస్, భరత్, రాకేష్, సత్తార్, మంద సురేష్, లక్ష్మణ్, కెల్లోతు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం గుర్తించినా, గుర్తించక పోయినా డిజిటల్ మీడియా అసెంబ్లీ ఎన్నికల కోసం పనిచేస్తుంది




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రభుత్వం గుర్తించినా, గుర్తించకపోయినా డిజిటల్ మీడియా పనిచేస్తుందని, ప్రభుత్వానికి డిజిటల్ మీడియా సేవలు అందించే ఆలోచనతో ఉందని, ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన దగ్గర నుండి అనుక్షణం వార్తలు సేకరించి ప్రచారం చేస్తామని ఉమ్మడి ఖమ్మం జిల్లా డిజిటల్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ముళ్ళపూడి రామారావు, మందా వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి తెలిపారు. ఈ నేపధ్యంలో శుక్రవారం ఖమ్మంలో స్థానిక బైపాస్ రోడ్ నందు గల గిరి ప్రసాద్ భవన్ సిపిఐ జిల్లా కార్యాలయంలో డిజిటల్ మీడియా సమావేశం గరెడెపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఎన్నికల్లో పనిచేసేందుకు పోలింగ్ కేంద్రాల్లో డిజిటల్ మీడియా తిరిగి వార్తలు సేకరించి ప్రచారం చేయుటకు ప్రభుత్వానికి విన్నవించామని తెలిపారు. ప్రభుత్వం స్పందించాలని కోరారు. ప్రజలకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం శక్తి వంచన లేకుండా పనిచేసే ఆలోచనతో డిజిటల్ మీడియా అసోసియేషన్ ఏర్పాటు చేశామని వారు అన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మంలో జిల్లాలో అనేక మంది డిజిటల్ మీడియాపై ఆధారపడి కుటుంబాలు ఉన్నాయని, రేపు తెలంగాణ అధికారంలోకి వచ్చే ప్రభుత్వం డిజిటల్ మీడియా రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారికి అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, నివాస స్థలాలు లేని వారికి నివాస స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిజిటల్ మీడియా వారికి హెల్త్ కార్డులు కూడా ఇవ్వాలని, మిగతా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వారిని గుర్తించిన విధంగా డిజిటల్ మీడియా రంగం వారిని గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు నీరుడు రమేష్, మార్కపూడి పురుషోత్తం, సహాయ కార్యదర్శులు అమరబోయిన ఉపేందర్, కోశాధికారి రేపల్లె నాగశేఖర్, కమిటీ సభ్యులు చింతా కొండలు, మద్దోజు శ్రావణ్, బోడపట్ల కార్తిక్, కట్టూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం మహాలక్ష్మి, సాయంత్రం సరస్వతి అలంకారాలలో అమ్మవారు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**





దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముస్తఫా నగర్ నిమ్మతోట ఏరియాలో ఏర్పాటు చేసిన అమ్మవారు శుక్రవారం ఉదయం మహాలోక్ష్మి, సాయంత్రం సరస్వతి అలంకారలలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళా భక్తులకు పండితులు త్రినాధ్ తీర్థప్రసాదాలు, విద్యా ప్రాప్తికై మహా సరస్వతీ సహిత మేధా దక్షిణా మూర్తి మహామంత్ర, హవనములు, వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం విద్యుత్ కాంతి దీపాలతో అశేష భక్తజన సందోహంతో భక్తులకు సర్వసతీ దేవి అలంకారంలో దుర్గామాత దర్శమిచ్చింది. ఈ కార్యక్రమంలో వైష్టవి, రమాదేవి పద్మ, మాధవి, దుర్గ, అనసూయ, జ్యోతి, జయ, శ్రీదేవి, భాగ్యలోక్ష్మి, జయంతి పాల్గొన్నారు.




# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20 :
మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాల వారు శుక్రవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేగా చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.


మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమ నిర్వాహకురాలికి దక్కిన అరుదైన గౌరవం

### -సావిత్రిబాయి పూలే అవార్డు అందుకున్న షెహనాజ్

అశ్వాపురం,అక్టోబర్20,ప్రభాతవార్త.



మండలపరిధిలోని మంచికంటినగర్‌లో ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న షెహనాజ్ బేగం మహరాజ్‌కు అరుదైన గౌరవం దక్కింది.ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత బహుజన రైటర్స్ నాల్గవ కాన్ఫరెన్ స్‌లో బహుజన సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు సుబ్రహ్మణ్యం మరియు సోషల్ వెల్ఫేర్ కేంద్రమంత్రి రాజ్ కుమార్ ఆనంద్ జీ చేతులమీదుగా సావిత్రిబాయి ఫూలే అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు కవులకు రచయితలకు స్వచ్ఛంద సంస్థలకు అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు.కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్దాక్షిణ్యంగా రోడ్డుపై వదిలేస్తున్న ప్రస్తుత సమాజంలో వారిని చేరదీసి అమ్మలకు అమ్మగా కులమతాలకు అతీతంగా సేవలందిస్తున్న ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షెహనాజ్ బేగం మహరాజ్‌ను సావిత్రి బాయి పూలే చేసిన సమాజసేవకు తక్కువేమీ కాదన్నారు.దేశంలోని 27రాష్ట్రాల నుండి 1000మంది డెలిగేట్స్‌కు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బహుజన రైటర్స్ న్యూఢిల్లీ అధ్యక్షులు మన్‌వీర్ సింగ్ పర్చా,నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం విజయ లలిత,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్,అవార్డు గ్రహీతలు షెహనా శ్వేకం,మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల నగదు సీజ్

అశ్వాపురం,అక్టోబర్20,ప్రభాతవార్త.



ఎన్నికల నియమావళి అమలులోవున్న నేపథ్యంలో సీఐ రవీందర్ సూచనలమేరకు ఎస్సై సురేష్ శుక్రవారం సాయంత్రం మండలకేంద్రంలో వాహనాల తనిఖీలు చేపడుతుండగా మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్తున్న కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న లక్ష రూపాయల నగదును పట్టుకున్నారు.పట్టుకున్న నగదును బూర్గంపాడు అశ్వాపురం స్పెషల్ స్వాడ్ ఆర్ ఐ రామ్‌నరేష్ పంచనామా నిర్వహించి సీజ్ చేశారు.వాహన తనిఖీలలో స్పెషల్ స్వాడ్ ఎఎస్ఐ సత్యనారాయణ, అశ్వాపురం హెడ్ కానిస్టేబుల్ రవి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాంబ్‌స్క్వాడ్ ముమ్మర తనిఖీలు

కరకగూడెం,ప్రభాతవార్త:



రానున్న ఎన్నికలను దృష్టి ఉంచుకొని పోలీసన శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది.మారుమూల ఏజెన్సీ మండలమైన కరకగూడెం ఎస్ఐ రాజారామ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీడీ టీం సహాయంతో మండలంలోని రోడ్లు, కల్వర్టులను మోరీలను అధునాతనమైన బాంబ్ డిస్పోజల్ పరికరాలతో క్షున్నంగా పరిశీంచిన పోలీసులు.ఎస్ఐ రాజారామ్ మాట్లాడుతూ..రానున్న ఎన్నికల విధులలో సంచరించే పోలీసులు,వాహనాలు మరియు టార్గెట్ పర్సన్స్‌ను ఉద్దేశించి మావోయిస్టుల కర్యాకలపాలకు ఎటువంటి తావు ఇవ్వకుండా ల్యాండ్ మైన్స్,క్లైమర్‌మైన్,ఇతర ఐయిడీస్ నుండి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు..

## బైక్ దొంగ అరెస్టు

### -నాలుగు మోటర్‌సైకిళ్లు స్వాధీనం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్20 :
మణుగూరులో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం మణుగూరు సీఐ ఏ. రమాకాంత్ తెలిపారు. మండలంలోని హనుమాన్ టెంపుల్ వద్ద శుక్రవారం మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు ఆదేశాల మేరకు మణుగూరు సీఐ రమాకాంత్ ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రీను, రాజేష్‌లు తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. మణుగూరు మండల అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఎస్కే అక్బర్ అనే యువకుడు మోటర్‌సైకిల్‌పై వెళ్తుండగా ఆపి మోటర్ సైకిల్ కాగితాలు అడగగా సరైన సయాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చి విచారించగా బైక్‌ల దొంగతనాలకు ప్పాడుతున్నట్లు చెప్పాడు. అతని వద్ద నుంచి నాలుగు మోటర్ సైకిళ్లు స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు.



## పినపాక ఎమ్మెల్యే టికెట్ సీపీఐకి కేటాయించాలి

### -ఏకాభిప్రాయంతో సీపీఐ కార్యకర్తల డిమాండ్

### -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20 :



పినపాక నియోజకవర్గంలో సీపీఐకి బలమైన కేడర్ కలిగిఉందని, సీపీఐకీ పినపాక ఎమ్మెల్యే సీటు కేటాయించాలని, ఏకాభిప్రాయంతో సీపీఐ కార్యకర్తల డిమాండ్ చేస్తున్నారని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం నిర్వహించిన మండల, పట్టణ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అసలైన అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందట్లేదన్నారు. దళిత బంధు, బీసీలకు ఆర్థిక సాయం వంటి పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకు, పార్టీ ఫిరాయించిన, వారి కండువా కప్పుకున్నవారికే కేటాయించారన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలు వారి కార్యకర్తలకు మాత్రమే ఇచ్చుకున్నారని ఆరోపించారు. పినపాక, భూర్గంపాడు నియోజకవర్గంలో సీపీఐ హయాంలో అనే అభివృద్ధి పనుల చేసిన ఘనత పార్టీకి ఉందన్నారు. రాష్ట్రంలోనే బలమైన నియోజకవర్గం పినపాక అని, సీపీఐ పార్టీ ఈసారి ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ సీపీఐ అలయన్స్‌తో పొత్తులో భాగంగా పినపాక సీటు సీపీఐకి కేటాయించాలని అన్నారు. అన్ని గ్రామల్లోని కార్యకర్తలు ఏకాభిప్రాయంతో కోరుతున్నారని, పినపాక నియోజకవర్గంలో బలమైన కేడర్ సీపీఐకి ఉందని ఎమ్మెల్యే సీటు ఇవ్వాలన్నారు. ప్రజలకు మంచి చేసే నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సొందే కుటుంబరావు, అక్కి నర్సింహారావు, సర్వర్, తోట రమేష్, వీరస్వామి, రాజబాబు, ఎస్వీ నాయుడు, దశరధం తదితరులు పాల్గొన్నారు.

## అవకాశవాద బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20 :
కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అవకావవాద పార్టీలను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మతతత్వ బీజేపీకి బీఆర్ఎస్ బీటీంగా పని చేస్తుందన్నారు. అభివృద్ధిపేరుతో రాష్ట్రంలో ఆర్థిక దోపిడి జరుగుతుందన్నారు. అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వ విఫలమైందని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, టీవీఎంవీ ప్రసాద్, నర్సింహారావు, బొల్లం రాజు, నందం ఈశ్వర్‌రావు, సుధాకర్, నాగమణి, రాజు, సత్యావతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో అన్నదానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 20 :
మండలంలోని బీటీపీఎస్ నందు శుక్రవారం దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 1500 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈ బి. బిచ్చన్న, ఇంజనీర్లు, కార్మిక సంఘాల నాయకులు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కోరానికి టికెట్ ఇస్తే ఓడించి తీరుతాం

## -రాంరెడ్డి వెంకట్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పార్టీలు మారుస్తూ అవకాశ రాజకీయాలకు ఆజ్యం పోసే కోరం కనకయ్యకు పార్టీ టికెట్ కేటాయిస్తే టికెట్ ఆశించే ఆశావాహులందరం కనకయ్యను ఓడించి తీరుతామని ఇల్లెందు నియోజకవర్గ ఆశావాహులు తేల్చిచెప్పారు. శుక్రవారం స్థానిక ఐత ఫంక్షన్‌హాల్‌లో దివంగత రాంరెడ్డి వెంకట్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని కాంగ్రెస్ ఆశావాహులు ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనానికి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, చరణ్‌రెడ్డి ముఖ్యఅథితులుగా హాజరై మాట్లాడారు. గడిచిని రెండు దఫాలుగా ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే గెలిచిందని గెలిచిన ఇద్దరు సైతం స్వార్థపూరితంగా పార్టీని విడిచివెళ్లారని అన్నారు. 2014లో కోరం కనకయ్యను కాంగ్రెస్ శ్రేణులు ఎంతో కష్టపడి గెలిపించిన నేపథ్యంలో అధికార పార్టీ కండువాకప్పుకుని వెళ్లారని తిరిగి 2018లో అదే పార్టీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారన్నారు. ఇప్పుడు ఆ పార్టీలో నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్‌లో చేరడంతో పాటు కాంగ్రెస్ టికెట్ ఖాయమంటూ ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను ఇక్కడ కూడా అమలు చేసి ఐదేళ్ల తర్వాత అవకాశం కల్పించాలని అన్నారు. అలా కాదని కోరంకు టికెట్ కేటాయిస్తే భీంఫాను దగ్ధం చేయడమే కాకుండా ఆశావాహులందరం కలసి ఓటమికి కృషి చేస్తామన్నారు. ఆశావాహుల్లో ఎవ్వరికి టికెట్ కేటాయించినా అందరం కలసి గెలిపించుకుంటామన్నారు. అభ్యర్థుల ప్రకటన ఇంకాజరగలేదు కాబట్టి అధిష్టానం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. పాలేరులో రాంరెడ్డి వెంకట్‌రెడ్డి సతీమణి పోటీ చేస్తే తన ఓటమికి కోరం కనకయ్య కృషి చేశారని అటువంటి వ్యక్తికి ఎలా టికెట్ ఇస్తారంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన కనకయ్యకు ప్రజలు బుద్దిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారని గెలిచే సీటును చేజార్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చీమల వెంకటేశ్వర్లు, డాక్టర్.రవి, డాక్టర్.రాంచందర్‌నాయక్ తదితర నియోజకవర్గ, మండల, పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేయటమే బిజేపి లక్ష్యం: రవీంద్రనాయక్



ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్20, ప్రబాతవార్త: వందల మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ తన కుటుంబ సోత్తుగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తు వారి కుటుంబంలోనివారికే అధికారం, పదవులు, ఆస్తులు కట్టబెడుతున్నాడని మాజీ మంత్రి బిజేపి నాయకుడు రవీంద్రనాయక్ ఆరోపించారు. శుక్రవారం బిజేపి ఎన్నికల కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, తెలంగానలోని లక్షల ఎకరాల భూములనఉ దోచుకోని కొన్నివారి కుటుంబం పేరిట, మరికొన్ని రియల్ ఎసిస్టేట్ కు అమ్ముకున్నాడన్నారు. మిగిలు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని పథకాల పేరిట అప్పుల రాష్ట్రంగ మార్చారన్నారు. మునుగోడు, హుజురబాద్‌ఎన్నికల్లో గెలుపుకోసం దళిత, గిరిజన బంధులను ప్రవేశపెట్టి వారి కార్యకర్తలకే ఇచ్చారన్నారు. దీనిపై సైతం కమీషన్ పోందారన్నారు. ఇక ఇప్పుడఉ బీసీ, మైనార్టీ బంధు పేరిటి మరో సారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. గిరిజన లంబాడిలకు చెందిన అన్ని బోర్డులను రద్దు చేసి ఒకేఒక్కట్రైబల్ బోర్డు ఏర్పాటు చేసి మూడు లక్షల కోట్లు దోచుకున్నడన్నారు. ఇదిఇలా ఉండగ రాష్ట్రాన్ని మద్యం మత్తుతో నింపుతు సోమ్ము చేసుకుంటు పేద, మధ్యతరగతి కుటుంబాల ఉసూరు పోసుకుంటున్నట్లు మండిపడ్డారు. ఏది ఏమైన త్వరలో జరిగే ఎన్నికల్లో బిజేపిని గెలిపించి కేసీఆర్ కుటుంబపాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బాలగాని గోపి, నాళ్ళ సోమసుందర్, మూజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య, లక్కినేని సురేందర్, పూన్యనాయక్, హతిరామ్‌నాయక్, బాలాజీ నాయక్, రాచంద్రనాయక్, బట్టు నాగేశ్వరరావు, రామారవు, రాచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరితో పొత్తు ఉన్న ఇల్లందు టికేట్ టీడీపికే కేటాయించాలి : ముద్రగడ



ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్20, ప్రబాతవార్త: రాష్ట్రంలో జరిగే అసెంబ్లి ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తున్న ఇల్లందు అసెంబ్లి టికేట్ మాత్రం టిడిపి ఆభ్యర్థికే ఇవ్వాలని అ పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ శుక్రవారం మహుబాద్ పార్లమెంట్ ఇంచార్జీ రామచంద్రయ్యను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగఅయన మాట్లాడుతూ, 2009 ఎన్నికల్లో టీడీపీ గెలువగ, 2014 ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిందన్నారు. ఇక 2018 ఎన్నికల్లో పొత్తులో భాగంగాకాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలపాల్సి వచ్చిందన్నారు. ఎన్ని పరిణామాలు జరిగిన, ఎందరు నాయకులు పార్టీని విడినా ఇల్లందు నియోజవర్గంలో టీడీపీబలంగా ఉందన్నారు. దీని దృష్ట్య పార్టీ అదినాయకత్వం ఇల్లందు టేకేట్‌ను టీడీపీ కే కేటాయించాలని అయనకు సూచించారు. వారి విన్నపాఎన్ని విన్నఅయన పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకోనివెళ్ళి చర్చిస్తానని హమీ ఇచ్చినట్లు తెలిపారన్నారు. వంశీ వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు పాలమూరి బాలకృష్ణ చాందవత్ రమేష్, కారు నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు



ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్20, ప్రబాతవార్త: హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి నివారణ, అరిక్టటేందుకు ప్రజలకు, యువతకు అవగాహన కలిపించే ది గాడ్స్ థేరిస్సా మహిళా మండలి అధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగ అసంస్థ ప్రాజెక్టు మేనేజర్ స్వామి మాట్లాడుతూ, దురువ్యసనాలకు దూరంగాఉండాలనే సామాజికి కార్యక్రమాలతో పాటు, పలు సాంస్కృతిక కార్యాక్రమాలను సైతం నిర్వహిస్తు ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాఆరోగ్య శ్రేయస్సే లక్ష్యంగా సంస్థ సభ్యులు పని చేస్తున్నట్లు తెలిపారు. ఇదిఇలా ఉండగ తెలంగాణ రాష్ట్ర పండుగైన బతుకమ్మ వేడుకలను మాసంస్థలో పనిచేస్తున్న మహిళలు అటపాటలతో ఘనంగా నిర్వహించారన్నరు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, జయలక్ష్మి, రాణి, రేహమత్, రమణమ్మ, సంగీత, స్వర్న తదితరులు పాల్గొన్నారు.




## దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: దేవి వవన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా జేకే కాలనీలో జేకే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిని దుర్గామాతకు వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్ హరిసింగ్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9రోజుల పాటు ప్రత్యేక పూజలను అందుకునే జగన్మాత దుర్గాదేవి ఎంతో మహిమాన్వితమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు దుర్గాదేవిని పూజిస్తే కష్టాలు తొలగి సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కరుణ కటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జేకే శ్రీను, దేరంగుల పోశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు రాజు

ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:



మాజీ మంత్రి తుమ్మలనాగేశ్వర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ నాయకుడు గోపగాని రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎవ్వరికి టికెట్ కేటాయించిన వారి గెలుపుకోసం కృషి చేయాలని తుమ్మల కోరినట్లు తెలిపారు. గతంలో తన తండ్రి శశిరాజ్ గౌడ్‌తో మాజిమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు సన్నిహిత సంబందాలు ఉన్నాయని తుమ్మల వెంటే తన పయనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, మురళి, వెంకటేశ్వర్‌రావు, ఎండీ అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు టీఎమ్మార్పీఎస్ మద్దతు



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో బీఆఎఆర్‌స్‌కు తెలంగాణ ఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటిస్తుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుకరాజు పేర్కొన్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మేకల శాం పేర్కొన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్‌లో జరిగిన సమావేశంలో మంత్రి తన్నీరుహరీశ్‌రావును కలసి బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో మద్దతు ప్రకటిస్తుందని బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మాదిగలకు సంక్షేమ పథకాలను అందజేస్తామని ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూత నందిస్తుందని మంత్రి హరీశ్‌రావు మామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టం చేసినట్లు అందుకూ మాదిగలు తమ ఓట్లను బీఆర్ఎస్‌కు వేయాలని కోరినట్లు తెలిపారు.

# కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాలు

## - బతుకమ్మను ఎత్తుకున్న కలెక్టర్ ప్రియాంక

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. అన్ని శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు







రంగురంగు పూలతో తయారు చేసిన బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కలెక్టర్ ప్రియాంక ఆల బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఆడారు. అంరదికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సంతోషంగా గడపాలని చెప్పారు. విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులు కొద్దిసేపు సందడి చేశారు. జెడ్పీ సీఈవో విద్యాలత, సంక్షేమాధికారి విదానయలత, బీసీ సంక్షేమాధికారి ఇందిర, ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## -నియోజకవర్గ అధ్యక్షుడు వజ్జా శ్యామ్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలో విస్తృతంగా పర్యటించి పలువురు గ్రామ పెద్దలను, నాయకులను, ఆర్ఎస్‌పి అభిమానులను కలిసి మద్దతు కోరారు. బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు వజ్జా శ్యామ్, కే.వి.రమణ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు సమావేశమై రానున్న ఎన్నకల్లో ప్రజల్లోకి బహుజన్ సమాజ్ పార్టీ మేనిఫెస్టోను తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. అన్ని వర్గాల ప్రజలు, యయువకులు, మహిళలు, రైతుల, రైతు కూలీలు, విద్యార్థుల సంక్షేమార్థం ప్రవేశపెట్టిన మానిఫెస్టో అద్భుతంగా ఉన్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్,



కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మానిఫెస్టోలు సంతోల వేలం పాటలు పాడినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ మానిఫెస్టోలోని కొన్ని ముఖ్య అంశాలు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా పాత్రికేయుడు సెనగ మల్లేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. వారి ఆరోగ్య యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకొని, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ నల్లగట్ల రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, నియోజకవర్గ ఇంచార్జ్ బూర్గుల కరుణాకర్, మండల అధ్యక్షుడు పాయం సింగరాజు, జబ్బా కృష్ణ, పీక మల్లేష్, డబ్ల్యూసీ కుమార్, ఇసంపల్లి శివకుమార్, మోహన్, ఎస్‌కే.సలీం, ఎస్‌కే.రఫీ, గాడిద ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల రక్షణ చట్టం మేనిఫెస్టోలో చేర్చాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

రజకుల రక్షణ చట్టం మేనిఫెస్టో చేర్చాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముదిగొండ రాంబాబు, చిటికెన ముసలయ్యలు అన్నారు. బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం రజకుల ఆత్మీయ సమ్మేళన సమావేశం తాటి కొండ రాజు, గడ్డం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముదిగొండ రాంబాబు, చిటికెన ముసలయ్యలు ఆమట్లాడుతూ.. తెలంగాణలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో రజక వృత్తిదారుల సమస్యలను పొందుపరచాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, వామ పక్షాలు, ఇతర రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటిస్తున్న సందర్భంగా ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలికంగా రజకవృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ఆయా పార్టీల ఎన్నికల ప్రణాళికలు చేర్చి, పరిష్కారానికి హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వృత్తి దారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కంచర్ల




శ్రీనివాస్, శివ కుమారి, లత, హుస్సేన్, నంద్యాల వెంకటేశ్వర్లు, బిక్షం, ఉప్పునూరు నాగయ్య, చింతల రాజ్ వెంకటేష్, రాంబాబు, గ్రామస్తులు ఎన్.నగేష్, మంచినీళ్ల కృష్ణ, శ్రీను, చిట్టెమ్మ, చంద్రమ్మ, రత్న, రమణ, రజిని, లింగమ్మ, అప్పారావు, దుర్గారావు, కృష్ణ పాల్గొన్నారు.




## సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు శుక్రవారం భక్తులకు శ్రీ సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా గుర్రాలచెరువు గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వద్ద, రామాలయం వద్ద, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయంలో పలు రూపాల్లో అమ్మవార్లు దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అలరించారు. ఫొటో:0201 మాట్లాడుతున్న నాయకులు

## 26న కొత్తగూడెంకు పాదయాత్ర



*దమ్మపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*

మంద కృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ఈనెల 26న జిల్లా కేంద్రం కొత్తగూడెంకు చేరుకుంటుందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు పేర్కొన్నారు. శుక్రవారం మందలపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ మహాపాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముసలయ్య, రాయల పుల్లారావు, రావూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుపేటలో నాగమణి ప్రచారం



*దమ్మపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అప్పారావుపేటలో టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి గడప గడపకు కాంగ్రెస్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బూత్‌స్థాయి సమావేశంలో అభయహస్తం 6 కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల గురించి వివరించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, షుకూర్, నాగబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

భూదాన్ పోచంపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం డిసిఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి రైతు పండించిన ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని అన్నారు.

# సి-విజిల్ యాప్ పై సిబ్బందికి అవగాహన : ఎంపీడీవో

**పిర్యాదు వచ్చిన వంద నిమిషాల్లో విచారణ**
**ఎంపీడీవో కార్యాలయం ముందు**
**బతుకమ్మ సంబురాలు**



*కారేపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*
ఎన్నికలకు సంబంధించి చేపడతారని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ముందు గురువారం పంచాయితీ కార్యదర్శులకు సీ - విజల్ యాప్ ద్వారా ఫిర్యాదు వచ్చిన 100నిమిషాల్లో విచారణ చేపడతారని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం పంచాయితీ కార్యదర్శులకు సి-విజిల్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... ప్రస్తుతం ఈ యాప్ ఆధునీకరణతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్‌తో అనుసంధానం చేసింది. అక్రమాలకు సంబందించిన ఫోటో యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల వ్యవధిలో దర్యాప్తు చేసిన ఫిర్యాదు దారుడికి సమాచారం తెలియజేస్తారు. ఈ సమాచారం జిల్లా ఎన్నికల అధికారితో పాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చేరుతుంది. ఎవరైనా కోడ్‌ను ఉల్లంఘించినా.... వివిధ పార్టీల అభ్యర్థులు, నాయకులు ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులు వంటివి ఇచ్చి ప్రలోభాలకు గురి చేసినా ఈ వివరాలను నేరుగా యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అలాగే ఎన్నికల ప్రచారంలో అనుమతులు లేకుండా లైడ్ స్పీకర్ వాడటం ఇతర నిబంధనలు ఉల్లంఘించినా... కులమతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యాలు చేసినా... ర్యాలీలు తీసినా.... ఈ యాప్‌లో ఫిర్యాదు చేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామాల్లో ఏమైనా అవంతరాలు ఉంటే వాటికి ఏలా స్పందించాలో వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ సంబురాలు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ముందు రంగురంగుల రంగవల్లులు వేసి బతుకమ్మ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మంలో పోటీకి సీపీఎం సిద్ధం

**- కోరిన సీట్లలో అభ్యర్థులను ప్రకటించారు....- వామ పక్షాలతో పోటికి సై....- పథకాల అమలులో పెరిగిన అదికార పార్టీ నేతల జోక్యం**



*కారేపల్లి,అక్టోబర్ 20, ప్రభాతవార్త :*
సీపీఐ (ఎం) బలంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనీసం 2చోట్ల సీపీఎం పోటీకి సన్నద్ధమైందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శుక్రవారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం ఎర్రబోడులో విలేకరులతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఇంకా తేలలేదని, ఉమ్మడి ఖమ్మంలో సీటు కేటాయించకుండా పొత్తు కష్టమేనన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీపీఐ (ఎం) భద్రాచలం, పాలేరు, సీపీఐ కొత్తగూడెం, వైరా కోరినట్లు తెలిపారు. భద్రాచలంలో అభ్యర్థిని ప్రకటించారని కోరని వైరాను ఇస్తామంటూ ప్రకటనలు ఇస్తున్నారని తెలిపారు. సీపీఐ(ఎం) ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండలో పోటీకి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో డబ్బు ప్రభావం ఉన్నా ప్రజా పోరాటాలు, దీర్ఘకాలిక ప్రయోజనాల వైపు ఓటర్లు మొగ్గ చూపుతారన్నారు. ప్రజల వెన్నంటే ఉండే వారి సమస్యలపై స్పందిస్తున్న వామపక్షాలకు ఎన్నటికి ఆదరణ ఉంటుందన్నారు. సీపీఐ (ఎం) బీజేపీని నిరోధించేయత్నంలోనే పొత్తులకు మొగ్గుచూపుతుందని, బీజేపీ వైపు చూసే ఏ పార్టీతోనైనా దూరంగానే ఉంటామన్నారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.... బీఆర్ఎస్ 5ళ్ళలో ఏనాడు ఇచ్చిన హామీలు మధ్యలోనే నిలిచిపోయి లబ్దిదారులు అవస్థలు పడుతున్నారన్నారు. రుణమాఫీ సగం కూడా పూర్తి కాలేదని, రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతూ బ్యాంకర్ల ఈసడింపులకు గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వం పథకాలలో అధికార పార్టీ నాయకులు జోక్యం విపరీతంగా పెరిగి అర్హులకు అన్యాయం జరుగుతుందన్నారు. లబ్దిదారులను ప్రకటించిన దళితబందు గృహలక్ష్మిలో అవకతవకలు జరిగాయని వాటిపై ఏలాంటి నిర్ణయం తీసుకుంటారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పోడుపై స్పష్టమైన వైఖరితో పోరాడిన సీపీఐ (ఎం)కు వైరా నియోజకవర్గ ఆదరణ పెరిగిందన్నారు. పొత్తు తేలకుంటే వైరాలో పోటీకి పార్టీ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బోజడ్ల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే వైరా సీటు కేటాయించాలి



*వైరా రూరల్, అక్టోబర్20,ప్రభాతవార్త:*
వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని, పొత్తులో ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి కేటాయించవద్దని పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిప్రాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. వైరా నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోతు రాందాస్‌నాయక్‌కు వైరా కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గంలో ఐదు మండలాల ముఖ్య నాయకులు నియోజకవర్గ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఖమ్మం జిల్లాలో ఏ నియోజకవర్గంలో రాని మెజారిటీ వైరా నియోజకవర్గ భారీ మెజారిటీతో గెలుస్తుందని, కావున కాంగ్రెస్ పార్టీకే టికెట్ కేటాయించాలని అది కూడా గెలుపు గుర్రమైన మాలోతు రాందాస్‌నాయక్‌కి కేటాయించాలని ఏఐసిసి, పిసిసికి జిల్లా పార్టీకి వారి డిమాండ్ చెప్పారు. పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన రాందాస్‌నాయక్ అయితేనే తప్పకుండా గెలుస్తారని, ఇతరులకు టికెట్ కేటాయించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఈ టికెట్ని కోల్పోవాల్సి వస్తుందని, ఖచ్చితంగా గెలుపు గుర్రం రాందాస్‌నాయక్‌కు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణప్రసాద్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, మున్సిపాలిటీ కౌన్సిలర్ బత్తుల గీత, పాలేటి నర్సింహారావు, బొళ్ళ గంగారావు, పల్లపు కొండలు, గొల్లపూడి కృష్ణారావు, పొట్టపల్లి శ్రీను, ఫణితి శ్రీను, బొడ్డు కృష్ణయ్య, పుష్పలత, గద్దె నీరజ, బాలమ్మ, మేదరి టోని హీరాలాల్, భీముడు నాగవేణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రోహిత్, నరేష్, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## ప్రజలకు అందుబాటులోకి పోస్టల్ సేవలు



*కారేపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*
పోస్టల్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామ పోస్ట్ ఆఫీస్‌లో శుక్రవారం డీసీడీపీపై అవగాహన నిర్వహించారు. సీతారాంపురం బీపీఎం ఎండి ఖాజా మొహినుద్దీన్ ఆధ్వర్యంలో ఐపీవో సూర్యదేవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తపాలా సేవలను అందుబాటులో ఉంచి పోస్ట్ ఆఫీస్‌లోనే వివిధ రకాల ఖాతా ఓపెనింగ్ మొబైల్ నెంబర్ లింకు, ఆసరా పించన్లు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటివి పొందవచ్చన్నారు. అలాగే 399తో రూ. 10లక్షలు ప్రమాద భీమా సౌకర్యం, ఆర్థిక రికవరీ డిపాజిట్, సెవింగ్ బ్యాంకు, సుకన్య సమృద్ధి పథకం, వంటివి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఓ నర్సింహారావు, గ్రామస్తులు సుడిగాలి బిక్షమయ్య, పోలూరి రామారావు, అంజిరెడ్డి, సుడిగాలి శరత్‌బాబు, టి రాంబాబు, సుడిగాలి మన్మధరావుతో పాటు మండల పరిధిలోని 20బ్రాంచి కార్యాలయాల సిబ్బంది, సీతారాంపురం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లు ముమ్మరం





*కారేపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*
విజయదశమి రోజున ప్రారంభమయ్యే కోట మైసమ్మ జాతరకు సంబందించి శుక్రవారం కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాలచార్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దసరా రోజున ప్రారంభమయ్యే జాతరకు సంబందించి భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పర్యవేక్షణకు సంబంధించి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5రోజుల పాటు నిర్విరామంగా కొనసాగే జాతరకు వచ్చే ప్రజలకు వాహనాల పార్కింగ్ ఏర్పాటుతో పాటు ప్రత్యేకంగా వాహన పూజలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయన్నారు. త్రాగునీటి సౌకర్యం వైద్య సదుపాయం ఆలయ పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా దేవాదాయ శాఖ సిబ్బందికి పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు. జాతర సాగే సమయంలో మద్యపాన నిషేదం, జంతుబలులు నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది, పర్సా లలిత, సాయికుమార్, మూడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్మజాలలో మహా చండి హోమం

*గుండాల ప్రభాతవార్త:*
వెల్మజాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని దుర్గామాత మండపం వద్ద శ్రీ మహాచండి హోమం వేదపండితులు వేణుగోపాలచార్యులు, సుధీర్ చార్యుల చేతుల మీదుగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెల్మజాల మాజీ సర్పంచ్ దాస సుబ్రమణ్య ప్రసాద్, మాజీ ఎంపీటీసీ వల్లపురెడ్డి నర్సింహారెడ్డి, సంగి శ్రీనివాస్, సంగి బాలరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు సింగారం నర్సింహ, తైదల శరత్ బాబు, చొప్పరి వినోద్ కుమార్, వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి, బొడ్డుపల్లి నరేష్, కోల సతీష్, సంగి ప్రసాద్, సిలివేరు రాజు, సింగారం నాగరాజు, ననుబోతుల రాజు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్‌ను సాగర్ జలాలతో నింపాలి



వైరా రూరల్, అక్టోబర్20,ప్రభాతవార్త: ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించాలని ఎండిపోతున్న వరి పంటను కాపాడాలని ఇరిగేషన్ కార్యాలయం ముందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, కిసాన్ ఖేత్ రాష్ట్ర కన్వీనర్ దాసరి దానియేలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాందాస్‌నాయక్ మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ నీటిమట్టం పూర్తిస్థాయిలో తగ్గిపోయాయని అన్నారు. పంటలను కాపాడేందుకు వైరా రిజర్వాయర్‌ను సాగర్ జలాలతో నింపాలని, ఆయకట్టు చివరి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సుమారు 30వేల ఎకరాలు వరి సాగు ఉందని, నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రేస్ నాయకులు పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వేముల కృష్ణప్రసాద్, వైరా నియోజకవరనగ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్ బత్తుల గీత, పాలేటి నర్సింహారావు, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, గొల్లపూడి కృష్ణారావు, పొట్టపల్లి శ్రీను, ఫణితి శ్రీను, బొడ్డు కృష్ణయ్య, పుష్పలత, గద్దె నీరజ, బాలమ్మ, మేదరి టోని హీరాలాల్, భీముడు నాగవేణి, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు సాయి రోహిత్, నరేష్, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సెంచరీ .. కేసిఆర్ హైట్రిక్ సిఎం

**- కాంగ్రెస్ రన్ ఔట్.. బిజెపి డకౌట్ - హుజురాబాద్ అభ్యర్థి, ఐపిఎల్ క్రీడాకారుడు కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారతదేశంలోని 29 రాష్ట్రాలలో ఎక్కడ స్వాతంత్ర్య చరిత్రలో ఏ పాలక ప్రభుత్వాలు అమలు చేయనటువంటి పేదల సంక్షేమ పథకాలను 10 సంవత్సరాల కాలంలో చిత్తశుద్ధితో అమలు చేసి, కేంద్ర ప్రభుత్వంతో అన్ని రంగాలలో ప్రశంసలు అందుకున్న బిఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం.. రేపు జరగబోతున్న అసెంబ్లీ సాధారణ శాసనసభ ఎన్నికలలో ఎవరు ఊహించలేని విధంగా బిఆర్ఎస్ పార్టీ సెంచరీ పూర్తి చేసి కేసిఆర్ మూడోవ సారి హైట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి గెలిచేంత సీన్ లేదని, 58 సంవత్సరాలు పరిపాలించింది అనాడు కాంగ్రెస్ పార్టేనని, ఆనాడు ప్రజలపై లేని సంక్షేమ పథకాల చిత్తశుద్ధి ఇప్పుడు ఎక్కడిదని ఆ పార్టీ రాష్ట్రంలో రన్ ఔట్ అవుతుందని, భారతీయ జనతా పార్టీకి రాష్ట్రంలో 119మంది అభ్యర్థులే లేరని అలాంటి పార్టీ అధికారం కోసం పగటికలలు కంటున్నదని, బిజెపి పార్టీ నవంబర్ 30న డకౌట్ అవుతున్నదని, ఐపిఎల్ క్రీడాకారుడు, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ సిటిసెంట్రల్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డిలు హజరుకాగా, కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ పనితీరుపై, ప్రతిపక్ష పార్టీల అరోపణలపై వాడివేడిగా మాట్లాడారు. తొలుత నియోజకవర్గ అడపడచులకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. 10సంవత్సరాల కాలంలో వేలాది కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి కేసిఆర్, హుజురాబాద్ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, సంక్షేమానికి ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పథకం హుజురాబాద్ నుండి ప్రారంభించిన విషయం కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. 2021 ఉప ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనివార్య కారణాల వల్ల గెలువకపోయిన తాను కేసిఆర్ సహకారంతో 300కోట్ల రూపాయలతో రెండు మున్సిపాలిటీలు, 106 గ్రామపంచాయితీలలో సంక్షేమ కార్య క్రమాలు చేపట్టిన విషయం కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితుల సంక్షేమమే ధ్యేయంగా భావించిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలో హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని, వందశాతం దళితబంధు పూర్తి చేసి, మిగతా 118 నియోజకవర్గాలలో, నియోజకవర్గానికి 1500 యూనిట్లను కేటాయించినట్లు కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. హైద్రాబాద్ మహానగరంలో అతిపెద్ద అంబేద్కర్ మహా విగ్రహం నిర్మించి, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన అంబేద్కరిస్టు కేసిఆర్ అని కౌశిక్‌రెడ్డి కొనియాడారు. రాష్ట్రంలో 24గంటలు ఉచిత కరెంట్‌తో పాటు, ఎన్నో సంక్షేమ పథకాలను పలు రకాల పెన్షన్లు ప్రవేశపెట్టి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి. కేసిఆర్ అంటేనే.. పెన్షన్లు, పెన్షన్లు అంటేనే తెలంగాణ.. అని, దేశంలో ముద్రపడిందన్నారు. రేపు కేసిఆర్ భీమా కుటుంబానికి ధీమా.. సంక్షేమ పథకం 93 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరబోతున్నదన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 15లక్షల వరకు ఉచిత భీమా వైద్య సౌకర్య ప్రభుత్వ కల్పించబోతున్నట్లు కౌశిక్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం బిఆర్ఎస్ పార్టీ గెలిచి, హైట్రిక్ ముఖ్యమంత్రిగా సిఎం అధికారం చేపట్టబోతన్నారని, అక్కడ సిఎం కేసిఆర్‌గా ఉన్నప్పుడు ఇక్కడ హుజురాబాద్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి శాసనసభ్యునిగా ఉంటే ఇక్కడ జరిగే అభివృద్ధి పనులు ఎలా ఉంటాయో.. నియోజకవర్గ ప్రజలు పెద్ద మనస్సుతో ఆలోచించాలని, చేతులెత్తి దండం పెట్టి ప్రార్థించారు. తాను ఇచ్చిన ఏ ఒక్క హామీని తూచ తప్పనని, నేను ఇచ్చే ప్రతి హామీ కరపత్రాలలో ముద్రించి, మీ ఇంటి ఇంటికి సరఫరా చేస్తున్నానని, ఆ కరపత్రం దాచిపెట్టి ఐదేండ్ల తర్వాత ఏ ఒక్క పనిచేయక పోయిన హుజురాబాద్ అంబేదర్ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాస్తానని కౌశిక్‌రెడ్డి శపతం చేసారు. కమలాపూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగాను, ఉప్పల్, శనిగరం, వావిలాల, చల్లూర్ మేజర్ గ్రామపంచాయితీలను మండలాలుగా చేసే బాధ్యత తనదని ఆయన గుర్తు చేసారు. నియోజకవర్గ ప్రజల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాపై కొంత మంది ప్రతిపక్ష నేతలు చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని నమ్మవద్దని, ఎమ్మెల్యేగా ఒక్కసారి నన్ను ఆశీర్వాదించండి అంటూ శిరస్సు వంచి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తక్కల్లపల్లి సత్య నారయణ రావు, దొంత రమేష్, కొలిపాక శ్రీనివాస్, పోల్నేని సత్యనారయణ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, జెఎసి నేత హన్మంతుగౌడ్, చంద గాంధీ, పంజాల తిరుపతి, రమేష్‌గౌడ్, ఎం. సుశీలతో పాటు పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నేతలు పలువురు పాల్గొన్నారు.

## మీ కోసం కష్టపడే నన్ను ఆదరించి ఆశీర్వదించండి .. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రజా సంక్షేమం అభివృద్దే నా ధ్యేయంగా పనిచేసి చూపిస్తానని నన్ను ఆదరించి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 5, 6, 17, 18, 19, 20వ వార్డులలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నా కష్టాన్ని గుర్తుంచుకోవాలని, నన్ను గెలిపిస్తే మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అన్ని గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేయడమే నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలతో గెలుస్తుంది



కల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలతో గెలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు. కల్లూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను ప్రజలు ఆదరిస్తున్నారని, తప్పనిసరిగా రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు



కల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బత్తులపల్లి గ్రామస్థులు, ఎంపిటిసి, టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు, పలువురు గ్రామ పెద్దలు తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుమ్మల వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## బాధిత కుటుంబాలకు డాక్టర్ మట్టా పరామర్శలు



కల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం కల్లూరు మండలంలో పర్యటించి, పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కల్లూరుకు చెందిన దేవళ్ళ భిక్షం ఇటీవల మృతిచెందగా వారి పార్ధీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న పడమర లోకారం గ్రామానికి చెందిన కొల్లజల చంద్రుడును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, ఉస్మాన్, ఏనుగు సత్యంబాబు, కేవీఆర్, నగేష్, తురాబలి, కొండలు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టు వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు

కల్లూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

కల్లూరులోని పంచదార పరిశ్రమ ఎదురుగా ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ప్రతి రోజు కట్టుదిట్టమైన తనిఖీలు చేస్తున్నట్లు ఎస్సై రఘు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లి ఎన్నికలు కోడ్ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రతి రోజు తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. మద్యం, నగదు తరలించకుండా చూస్తున్నామని తెలిపారు. విడతల వారీగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్యూటలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీలతో పాటు నెంబర్‌ను రికార్డులో నమోదు చేసుకుని పంపిస్తున్నట్లు వివరించారు.

## శివాలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



*కామేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*
కామేపల్లిలోని శ్రీ బాలా త్రిపుర సుందరి ఇష్ట కామేశ్వరి స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో జరుగుతున్నాయి.అందులో భాగంగా శుక్రవారం 6వ,రోజు సరస్వతి దేవి అలంకారంతో దర్శనమిచ్చారు.చదువుల తల్లి సరస్వతి దేవి రూపంలో దేవిని ఆరాధించడం వల్ల బుద్ధి, వికాసం, విద్యా లాభం కలుగుతాయని భక్తులు విశేష పూజలు చేశారు.శరన్నవరాత్రి ఉత్సవాల విశిష్టతను మాతాజీ ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి, సాయి, రామకృష్ణ, నర్సింహాశర్మ, మోసం కృష్ణమూర్తి, నర్సింహారావు, భాగ్యమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తాం...



*కామేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*
ఎన్నికలలో బీజేపీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన బిజెపి నేత భట్టు నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం నిర్వహించిన బూత్ కమిటీ, శక్తి కేంద్ర సమ్మేళనంలో భారతీయ జనతా పార్టీని గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి, పార్లమెంట్ సభ్యులు ధరావత్ రవీందర్నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై విరుచుకుపడ్డారు.ఇల్లందు గడ్డపై బీజేపీ జెండా ఎగరవేస్తామన్నారు.ఇల్లందు బరిలో ఉన్న భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ....అధిష్టానం ఆదేశాలకనుగుణంగా కష్టపడి పనిచేస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సోమసుందర్, అసెంబ్లీ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ, మాజీ శాసన సభ్యులు ఊకె అబ్బయ్య, సీనియర్ నాయకులు లక్కినేని సురేందర్, కామేపల్లి మండల, జిల్లా నాయకులు భూక్యా శ్రీనునాయక్, జర్పల రామారావు, హతిరామ్నాయక్, సేవాలాల్ సేన ప్రేమ్చంద్నాయక్, బూత్ కమిటీ సభ్యులు, గ్రామస్దాయి నాయకులు ,మండల స్దాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రిలీజ్ చేయాలి

*కామేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వెంటనే రిలీజ్ చేయాలని బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ డిమాండ్ చేశారు.

కామేపల్లి మండల సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులు శుక్రవారం ఆయనను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు.సీఎం రిలీఫ్ ఫండ్కి అప్లై చేసి దాదాపు రెండు సంవత్సరాలు దాటిన ఇంకా చెక్కులు రాలేదని ఎవ్వరికి బాధ చెప్పుకున్న ప్రయోజనం లేదని వాపోయారు.బాధిత 30కుటుంబాలు ఇదే దీనమైన స్దితిలో ఉన్నారని స్దానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బతుకమ్మ ఉత్సవాలతో ఓటర్ నమోదు అవగాహన



*నేలకొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*
జిల్లా కలక్టర్ ఆధేశాల మేరకు నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణ నందు శుక్రవారం మండలం లోని అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులతో కల్సి బతుకమ్మ ఆటపాటల ఉత్సవాలతో ఓటర్ల అవగాహనా కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్బంగా నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన జరుగు శాసనసభా ఎన్నికలకుగాను ఓటర్గా పేరు నమోదు చేయించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. సి విజిల్ యాప్లో ఎన్నికలకు సంభందించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే చేయవచ్చునని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపివో సిహెచ్.శివ, వివిద ప్రభుత్వశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.


## కాంగ్రేస్ పధకాలను ప్రచారం చేసిన పొంగులేటి



*నేలకొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*
కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను శుక్రవారం తిరుమలాపురం గ్రామం నందు జిల్లా కాంగ్రేస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు చెరువు స్వర్ణ, వెన్నపూసల సీతారాములు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన ఎంపీటీసీ నల్లమోతు

*కామేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*



మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, పెంజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.కాంగ్రెస్ పార్టీలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,మల్లిఖర్జున్ ఖర్గే,టిపిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి సమక్షంలో చేరి పార్టీ విజయానికి తుమ్మల విశేష కృషి చేస్తుండటం పట్ల అభినందనలు తెలిపారు.అనంతరం తుమ్మలతో కలిసి ఖమ్మంలో ఎన్నికల ప్రచారం కూడా ఇంటింటా నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ,కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి కూడా అడ్డుకోలేదని నల్లమోతు లక్ష్మయ్య స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కోసం అన్ని వర్గాల ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని తెలిపారు.

## విద్యార్ధులను క్రీడల్లోనూ ప్రోత్సహించాలి

*చింతపల్లి ప్రభాతవార్త:*
తల్లిదండ్రులు తమ పిల్లలను చదువులకే పరమితం చేయకుండా క్రీడల్లోనూ ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే సేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో మునుకుంట్ల శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ను శుక్రవారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే సేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చదువుతో పాటు క్రీడలూ విద్యార్ధులకు అవసరమని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్రీడల్లో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదువులకే పరిమితం చేయకుండా క్రీడల్లోనూ ప్రోత్సహించాలన్నారు.




## కేసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రచారం చేయండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పనులను పార్టీ శ్రేణులు ప్రజలలోకి తీసుకు వెళ్ళాలనినేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మాయ్య వెల్లడించారు. శుక్రవారం బోదులబండ గ్రామం నందు బిఆర్ఎస్ గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మాయ్య మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ది కందాళ ఉపేందరరెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. పాలేరు శాసనసభ్యుడుగా కందాళ ఉపేందరరెడ్డినిగెలిపించుకోవడం ద్వారానే పాలేరు ప్రా ంతం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫోస్టోను పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి, బోదులబండ పిఏసిఎస్ల అధ్యక్షులు కోటి సైదారెడ్డి, అనంతు కాశయ్య, బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, బిఆర్ఎస్ నాయకులు అనగాని నర్సింహరావు, మరికంటి కన్నయ్య, అనంతు దాస్, పొట్టపింజర నాగులు, పొట్టపింజర రాజేష్ పాల్గొన్నారు.

## రాష్టంలో కాంగ్రేస్ అధికారంలోకి రావడం ఖాయం

*నేలకొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*



రాష్టంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని జిల్లా కాంగ్రేస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు రాష్ట్ర కాంగ్రేస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) క్యాంపు కార్యాలయంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, ముత్తినేని వీరయ్య, మైసా శంకర్, మామిడి వెంకన్న, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, గండికోట సుబ్రహ్మణ్యం రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మం, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, వాక శ్రీనాథ్, బోయిన వేణు, బోయిన నాగరాణి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 20,ప్రభాతవార్త :*
తి మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన గుజ్జ రామకృష్ణ అనే దళితుడు పై అదే గ్రామానికి చెందిన బీసీ వర్గానికి చెందిన నలుగురు వ్యక్తులు రామకృష్ణను కులం పేరుతో దూషించడమే కాకుండా దాడికి ప్రయత్నించడంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విజిలెన్స్ అండ్ మానేటర్ కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రం శుక్రవారం పేర్కొన్నారు. బచ్చోడు గ్రామానికి వెళ్ళి జరిగిన విషయంపై రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. స్దానిక ఎస్సైతో మాట్లాడి విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మాలలను తిట్టినా వారిపై దాడులు చేసినా సహించేది లేదని, అలాంటి వారిపై వెంటనే ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, లేనియెడల ఉద్యమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కామ ప్రభాకర్, మాల మహానాడు ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరం యావత్ నా కుటుంబం

**- గోళ్ళపాడు ఛానల్ అభివృద్ధి, ఆధునీకరణతో ఒక్క అడుగు ముందే ఉన్నాం**

**-ఇక్కడ పని చేస్తున్న కార్మికులకు అన్ని సందర్భాల్లో అండగా ఉన్నాం**

**- ప్రతి ఒక్క పథకాన్ని వారి గడపకు తీసుకెళ్లి స్వయంగా అందజేశాం**

**-మార్కెట్‌కు ఇబ్బందులు, భంగం కలిగించే ప్రయత్నం ఎవ్వరు చేసిన ఉపేక్షించేది లేదు**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగర గ్రెయిన్ మార్కెట్ ట్రాలీ వర్కర్స్ యూనియన్(బీఆర్‌ఎస్‌కేవీ) అధ్యక్షుడు నున్నా మాధవరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరం యావత్ నా కుటుంబంగా భావించాం కాబట్టే వన్ టౌన్, టూ టౌన్‌తో పాటు త్రీ టౌన్‌ను కూడా సమానంగా అభివృద్ధి చేయడం జరిగిందని, గోళ్ళపాడు ఛానల్ అభివృద్ధి, ఆధునీకరణతో ఒక్క అడుగు ముందే ఉందన్నారు. ఇక్కడ పని చేస్తున్న కార్మికులకు అన్ని సందర్భాల్లో అండగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని వారి గడపకు తీసుకెళ్లి స్వయంగా అందజేశామని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని, అందుకే వారికి వివిధ సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టి అందిస్తున్నామని చెప్పారు. మార్కెట్‌కు ఇబ్బందులు, భంగం కలిగించే ప్రయత్నం ఎవ్వరు చేసిన ఉపేక్షించేది లేదని, మల్లు కర్ర పట్టుకుని కాపలాగా ఉన్నామని, అప్పుడు చేప్పిన, ఇప్పుడు కూడా చెప్తున్నానని అన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఇక్కడి నుండి తరలించడానికి ఎవరు ప్రయత్నం చేశారో ప్రజలకు తెలవదా, పట్టు బట్టి కోట్లాడి ఆపింది నేను, ఇక్కడ పని చేస్తున్న కకార్మికుల విజ్ఞప్తి మేరకు అపడం కార్మికులకు, వ్యాపారులకు తెలుసు అని అన్నారు. ఇదే మార్కెట్ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు నిధులతో మార్కెట్ అభివృద్ధి చేయడం జరిగిందని, ఇంకా చేస్తామని హామీ ఇచ్చారు. త్రీ టౌన్ ప్రాంతంపై అనేక దశాబ్దాలుగా ఉన్న వివక్షను తొలగించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని, వచ్చే ఎన్నికల్లో కార్మిక పక్షపాతి బీఆర్‌ఎస్ ప్రభుత్వంకు అందరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని



విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, నాయకులు బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడకే తమ ఓటు అని మూకుమ్మడి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, పగడాల నాగరాజు, తోట వీరభద్రం, యర్రా అప్పారావు, మన్నెం కృష్ణ, మరాఠీ యాదయ్య, పత్తిపాక రమేష్, కృష్ణ, మోటే కుమార్, కోడి లింగయ్య, మాటేటి నాగేశ్వరరావు, దడవాయి కార్మికులు, మార్కెట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ శరన్నవరాత్రి మహోత్సవాల్లో దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మి తాయారమ్మ సన్నిధిలో అమ్మవారు అష్టలక్ష్మి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కాగా శుక్రవారం ఆరవరోజు అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు శుక్రవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీలక్ష్మి అమ్మవారి సన్నిధిలో అభిషేకం, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు దేవస్థాన ఆవరణంలోని చిత్రకూటమండపంలో సామూహిక శ్రీరామాయణ పారాయణము, మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మితాయారమ్మ వారి సన్నిధిలో మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన మహామంత్రపుష్పము ప్రసాద గోష్టి, 7 గంటల నుండి 8.30 గంటల వరకు చిత్రకూట మండపంలో శ్రీరామయాణ ప్రవచనము నిర్వహించారు. రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భద్రాద్రి దేవస్థానంలో సోలార్ విద్యుత్ సరఫరాను ప్రారంభించిన ఈవో రమాదేవి

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో 500 కేడబ్ల్యూ విద్యుత్ సరఫరాకై దేవస్థాన యంత్రాంగం దాతల సహకారంతో సన్నాహాలు ప్రారంభించగా శుక్రవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి 75కేడబ్ల్యూల విద్యుత్ సరఫరాను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ముందుగా దేవస్థాన అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోలార్ విద్యుత్ వినియోగించే ప్రథమ దేవస్థానంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నిలవడం విశేషం. దీంతో భద్రాచలం రామయ్య భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వావి ంవారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చా రు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తుల కు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరిం చారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సెలవుల్లో ఊరువెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలి

**-ఏఎస్పి పరితోష్ పంకజ్**

భద్రాచలం ప్రభాతవార్త:



వివిధ రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం భద్రాచలం వచ్చి ఇక్కడే స్థిరపడిన వారు ఉన్నారని, దసరా సెలవుల్లో ప్రజలు ప్రయాణాలు, ఊళ్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాల్సిందిగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, చెడిపోయిన వస్తువులు కొనుగోలు చేసేవారిపై నిఘా పెట్టాలని తెలిపారు. రాత్రిళ్ల అనుమానంగా సంచరించే వారిని పలుకరించి వారి వివరాలు సేకరించి ఏదైనా అనుమానం వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలని అన్నారు. శివారు ప్రాంత కాలనీల్లో తాళం వేసిన ఇళ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వెతికి, రాత్రిళ్ల చోరీలకు పాల్పడతారని వెల్లడించారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి వెళ్లొద్దన్నారు. బ్యాంకు లాకర్లలో పెట్టుకోవడం ఉత్తమం అని తెలిపారు. ఇరుగు పొరుగువారిని ఇంటిని కనిపెట్టుకోమని చెప్పాలని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని వచ్చేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఇంట్లో వృద్ధులు, మహిళలు ఉన్నప్పుడు సమాచారం పేరుతో వస్తే నమ్మొద్దని తెలిపారు. కాలనీల వారీగా గస్తీ దళాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాళం వేసి ఊరికి వెళ్తే మీ సమీప పోలీసు ఠాణాలో సమాచారం ఇవ్వాలని వివరించారు. అనుమానితుల సమాచారం పోలీసులకు అందిస్తే చోరీల నివారణకు సహకరించిన వారవుతారని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వాలనుకునే వారు 100 లేదా సమీప పోలీసు ఠాణాలో సంప్రదించవచ్చుని ఆయన సూచించారు.

## ఎన్నికల అవగాహన సదస్సు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 – ప్రభాతవార్త:



మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన బం గారుచెలక, ల క్ష్మీపురం, బొ జ్జలగూడెం, చిం తకుంట, తిప్పగుట్ట, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల ప్రాంతాల్లో శుక్రవారం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పర్య టించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్, రాజమౌళిలతో కలిసి గ్రామాల్లో ప్రజలకు ఓటుహక్కు విలువనువివరించారు. ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఏమైన సమస్య ఉంటే వెంటనే 100కు డయల్ చేసి చెప్పాలని అన్నారు.

## బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాట్ల పరిశీలన

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 20 – ప్రభాతవార్త:



బతుకమ్మ ఘాట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం పరిశీలించారు. ఉత్సవ కమిటీ సభ్యులకు,ఎంపీడీవో, ఇతర అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. కొత్తగూడెం పట్టణం, లక్ష్మీదేవిపల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున మ హిళలు బతుకమ్మతో మొర్రేడు వాగు ప్రాంతానికి సద్దుల బతుకమ్మతో వస్తారని, వాటిని నిమజ్జనం చేస్తారని, అప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పూర్తి సహకారం ఉంటుందని, మంచి వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ కోనేరు పూర్ణచందర్‌రావు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో శ్రీనివాసరావు, లగడపాటి రమేష్, సాంబశివరావు, సీఐలు కరుణాకర్, మురళి, ఎస్సై జీవన్‌కుమార్‌లు ఉన్నారు.